ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
నవంబర్ 20, 2016

గ్రాఫిక్స్ ఫైట్లు







ENTERED
KSR02131UK





బాలీవుడ్ రాక్ బ్యాండ్

పాప్ సంగీతంలో శ్రోతల్ని ఉర్రూతలూగించే రాక్‌బ్యాండ్ పై కథాంశాలు ఇండీ పాప్ శకం ద్వారా 90వ దశకంలో బాలీవుడ్‌లోకి ప్రవేశించాయి. ఈ చిత్రాలు షారుక్, సల్మాన్, అజయ్ దేవ్‌గణ్, సునీల్ శెట్టి, ఇమ్రాన్ హష్మి, రితేష్, అర్జున్ రామ్‌పాల్‌కు మంచి ఇమేజ్‌ని తెచ్చిపెచ్చాయి. రాక్‌బ్యాండ్ కథాంశంతో 1995లో విడుదలైన చిత్రం 'కభీ హా కభీ న'. షారుక్ హీరోగా నటించిన ఈ చిత్రంలో పూర్తి తరహా రాక్ బ్యాండ్ బృందం లేకపోయినా సింగర్‌గా లీడ్‌రోల్ చేసిన షారుక్ ప్రేక్షకుల ప్రశంసలందుకున్నాడు. హాలీవుడ్ కల్ట్ క్లాసిక్ చిత్రం 'ది అన్‌యూజీవల్ సస్పెక్ట్స్' బాలీవుడ్ రీమేక్ చిత్రం 'చాక్లెట్'. ఈ చిత్రంలో సునీల్ శెట్టి, ఇర్ఫాన్ ఖాన్, తనుశ్రీ దత్తా, అర్షద్ వార్సీ, ఇమ్రాన్ హష్మి రాక్‌బ్యాండ్ కళాకారులుగా మంచి నటన కనబరిచారు. 'మార్నింగ్ రాగా' చిత్రంలో కర్ణాటక సంగీతం, ఫ్యూజన్ మిక్స్‌తో చేసిన 'తాయే యశోదా' పాట ఎంతో మంది యువగాయకులకి పేరుతెచ్చిపెట్టింది. పూర్తి రాక్ బ్యాండ్ స్టైల్‌ని ఆపాదించుకున్న ఈ చిత్రంలో కార్నాటిక్ సింగర్‌గా అద్భుత నటన కనబరిచిన షబానా అజ్మీ జాతీయ స్థాయి అవార్డుని గెలుచుకున్నారు. రితేష్ దేశ్‌ముఖ్ ప్రముఖ మోడల్ నర్గిస్ ఫక్రీతో కలసి నటించిన చిత్రం 'బాన్జో' రాక్‌బ్యాండ్ కథాంశంతో వచ్చిన ఈ చిత్రం ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద పల్టీకొట్టినా నటులకి మంచి ఇమేజ్‌ని అందించింది. అర్జున్ కాశ్యప్ నిర్మించిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రం 'పాంచ్'లో కాయ్ కాయ్ మీనన్, తేజస్విని కొల్హాపురి, ఆదిత్య శ్రీవాత్సవ్, విజయ్ మౌర్య, జాయ్ ఫెర్నాండెజ్ రాక్‌బ్యాండ్ స్టైల్‌తో అదరగొట్టారు. 'లండన్ డ్రీమ్స్'లో రాక్‌బ్యాండ్ కళాకారులుగా ప్రేక్షకుల మనసు దోచుకున్నారు సల్మాన్ ఖాన్, అజయ్ దేవ్ గణ్. మ్యూజిక్ బ్యాండ్ థీమ్‌తో బాలీవుడ్‌లో ఎన్ని చిత్రాలు వచ్చినా 2008లో విడుదలైన 'రాక్ ఆన్' పూర్తిస్థాయి రాక్‌బ్యాండ్ చిత్రంగా పెద్ద హిట్ కొట్టింది. ఈ చిత్రంలో గిటారిస్ట్ పాత్రకు జాతీయస్థాయి అవార్డును గెలుచుకున్నాడు అర్జున్ రామ్ పాల్. ఇప్పుడు 'రాక్ ఆన్ 2' సీక్వెల్ విడుదలైంది.





KSR02B146
ENTERED



ఆ పచ్చకళ్లలో...!

ఆ కళ్లు చాలా అరుదు. ఆ కళ్లు చాలా చాలా ప్రత్యేకం. ఆ కళ్లున్నందుకు పెట్టిపుట్టాలి. కానీ తాను పుట్టుండకూడదనుకుంది షర్బత్ గులా. నేషనల్ జాగ్రఫిక్ ముఖచిత్రంగా మార్చినా.. ఆమె ఆ కళ్లే లేకుంటే బాగుండనుకుంది. ఆ కళ్లతో యుద్ధ బీభత్సాన్ని చూసింది. తన కన్నవారి చావుల్ని చూసింది. దహించుకుపోతున్న జీవితాన్ని ఇంకా చూస్తూనే ఉంది. అందుకే ఆ పచ్చకళ్లలో ఏదో దావాగ్ని జ్వలించింది కెమెరా క్లిక్‌మన్న క్షణంలో. ఎందుకలా ఆమె కళ్లు భగ్గుమన్నాయో... ఆ వివరం తెలిస్తే గుండె తడారిపోతుంది. శరణార్థి బతుకు చిత్రం ఆమె ముఖచిత్రంలో పొడిపొడిగా కన్పిస్తుంది.

అదొక ఆఫ్ఘన్ శరణార్థుల శిబిరం. యుద్ధ దాడుల గాయాలతో వణికిపోతోంది. బిగుసుకుపోయిన ఆ సమూహంలో కొట్టొచ్చినట్టు ఎర్రని స్కార్ఫ్ కట్టుకున్న ఓ రూపం కదులుతోంది. నేషనల్ జాగ్రఫీ సొసైటీ ఫోటోగ్రాఫర్ స్టీవ్ ఎమ్‌సి కుర్రే చూపులు ఆ అమ్మాయి దగ్గర ఆగిపోయాయి. అటు వైపుగా కెమెరాను సరిచేసుకుంటూ ఆమె ముఖంవైపు తిరిగాడు. సర్రున తిప్పిన ఆమె ముఖంలో ఏదో తీవ్రత స్టీవ్‌ను స్థాణువు చేసింది. మెరుస్తున్న ఆమె పచ్చకళ్లపై ఫోకస్ పడింది. ఒక్కసారిగా చెదిరిపోయాడు. తమ దీనస్థితికి కోపం, ఆవేశం, ఆవేదన, ఆందోళన, భయం అన్నీ ఆ కళ్లలో ఒక్కసారిగా భగ్గుమన్నాయి. స్టీవ్ తేరుకుని ఫొటోలు తీసుకున్నాడు. ఆ తర్వాత వాటిని సంస్థకు సబ్‌మిట్ చేశాడు. అనుకున్నా అనుకోకున్నా ఆ యేటి నాట్‌జియో మేగజీన్ ముఖచిత్రం అదే అయ్యింది. అప్పుడు షర్బత్ వయస్సు 12 సంవత్సరాలు. ఆ ఫోటోకు (ఆఫ్ఘన్ గర్ల్) అని పేరు పెట్టాడు. 1984 నాటి ఆ కథ ఇన్నాళ్ల తర్వాత మళ్లీ ఎందుకంటే... భర్త తనను వదిలెలుతూ హెపటైటిస్–సి వ్యాధిని మాత్రం తనతో తీసుకెళ్లడం మరిచిపోయాడు. ఆ వ్యాధి ముదిరి వైద్యం కోసం ఆమె బెంగళూరు ఆస్పత్రికి రాబోతోంది.

ఇది కథ కాదు

షర్బత్‌కు ఆరేళ్ల వయస్సులోనే తల్లిదండ్రులు బాంబుదాడిలో చనిపో యారు. అమ్మమ్మ దగ్గరే పెరిగింది. 1984 యుద్ధ సమయంలో అమ్మమ్మతో బాటు గులా, తన ముగ్గురు అక్కలు, అన్న పాకిస్థాన్ సరిహద్దులోనున్న నాసిన్‌బాగ్ శరణార్థుల శిబిరంలో చేరారు. అక్కడున్న తాత్కాలిక స్కూలులో చేరింది. నిత్యం బాంబులు, మారణ హోమం నుంచి బయట పడ్డానని షర్బత్‌కు అనిపించింది. కానీ అది తాత్కాలికమేనని తెలీదు. ఆడపిల్లల్ని ఎత్తుకెళ్లిపోతున్నారనే భయంతో షర్బత్‌కు 13 సంవత్సరాల వయస్సులోనే రెహమత్ గులాతో వివాహం చేసేశారు. ఆమె బాల్యపు ఛాయలు పోకుండానే పొట్టమీద చారలు తేలాయి. వెంట వెంటనే ముగ్గురు కుమార్తెలకు తల్లైంది. అంతా అయోమయం, భద్రత లేని వాతావరణంలోనే ఇంకొన్ని ప్రాణాల్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి. ఈలోగా భర్త హెపటైటిస్–సి వ్యాధితో చనిపోయాడు.

తానెవరో...

1990లో షర్బత్ గులా ఎక్కడుందని తెలుసుకోడానికి అనేక ప్రయత్నాలు చేశాడు ఎమ్‌సి కుర్రే. నేషనల్ జాగ్రఫీ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌కు మరలా 2002లో వెళ్లారు. అక్కడ గులా గురించి అడగ్గా సొంతూరుకి వెళ్లారని చెప్పారు. చివరికి కవర్ ఫోటో చూపగా ఒకతను గులా రెహమత్ భార్యగా గుర్తించి ఆమె గ్రామం చూపాడు. స్టీవ్‌ని కలవడానికి మొదట తటపటాయించినా, తన చిన్ననాటి ఫోటో చూపడంతో మాట్లాడింది. ప్రస్తుతం గులా వయస్సు 42 ఏళ్లు. ఆమె అప్పటి ఫోటోనూ తీశారు కర్రీ. అప్పటికీ ఆమె కళ్ళలో తీవ్రత అలాగే ఉంది. సంతోషంగా ఉన్నారా అని స్టీవ్ అడిగిన ప్రశ్నకు గులా సమాధానమిస్తూ తాలిబన్‌ల కింద దుర్భర జీవితం కన్నా ఇప్పటి పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని బదులిచ్చింది. అంటే ఆమె కష్టాలు ఆఫ్ఘన్ నష్టాలు ఇంకా తీరలేదన్న మాట. గులాతో మాట్లాడిన తర్వాత నేషనల్ జాగ్రఫీ వారు ఆమె గురించి 'మోనాలిసా ఆఫ్ ఆఫ్ఘన్ వార్' అనే టెలివిజన్ డాక్యుమెంటరీని తీశారు. ఇవేమీ ఆమె పరిస్థితిని అర్థం చేసుకునేలా చేయలేదు.. ఆమె దీనస్థితిని మార్చలేదు. 2016 అక్టోబర్ 26న ఆఫ్ఘన్ దేశస్తురాలైన గులా నకిలీ గుర్తింపుతో పాకిస్థాన్‌లో నివసిస్తున్నదనే కారణంతో ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఆమెను అరెస్టు చేసి 15 రోజుల జైలు శిక్ష విధించింది. శిక్షతో బాటు లక్షా పదివేలు జరిమానాను విధించారు. అక్రమంగా ఉంటోందన్న ఆరోపణలు రుజువైతే 14 ఏళ్ల జైలుశిక్ష తప్పదు. హెపటైటిస్–సీతో బాధపడుతోందని జైలు అధికారులు చెప్పడంతో బెయిల్ దొరికింది. భారత్‌లో ఉచిత వైద్యం కోసం బెంగళూరుకు తరలించనున్నారు. షర్బత్‌కు చదువు రాక గుర్తింపు విషయంలో పొరపాటు జరిగిందని, శరణార్థి సమస్యను అర్థం చేసుకోవాలని ఆఫ్ఘన్ బృందం అంటోంది. ఆరోగ్యం కుదుటపడితే ఆఫ్ఘన్ ప్రభుత్వం అంతా చూసుకుంటుందని చెబుతోంది. ఈసారి స్టీవ్ తీసే ఫోటోలో తీవ్రత తగ్గిపోవాలి, నవ్వు విచ్చుకోవాలి షర్బత్ ఆ పచ్చ కళ్లలో.

– కుమారి



జ్ఞాపకం..................3
సకల సద్గుణాల చైతన్యశీలి
స్టార్........4
నేను కీర్తి
నవ్వుల్ పువ్వుల్......... 5
వింత లోకం...........10
జుత్తు వారసత్వం
వినూత్నం...............11
చరిత్ర లోతుల్లోకి
కవిత్వమ్...............14
కాందిశీకులు

ఇండెక్స్

గ్రాఫిక్స్ ఫైట్‌లు

అట్టమీది కథ...6

నాకళ్ళతో - 12
అరేబియన్ ప్రపంచం

తెలుసా...................15
పెట్టె కొంచెం.. కూత ఘనం
కథ 16
చితికిన బతుకులు
రుచి........................21
చికెన్ బాల్స్
బాల నేస్తాలు............23
మినీ మైక్
పద వికాసం.....
....24

కథ చెప్పే కళ దస్తంగోయ్

'రామీ' తన ప్రాణాలకు తెగించి సిరియా శరణార్థులకు దొంగ చాటుగా ఆహారాన్ని చేరవేయడమే కాక, శిబిరాల్లోని వేలాది మంది పిల్లల కోసం ఆట బొమ్మల్ని అందించడం అతని తెగువకి నిదర్శనం. పెద్దగా చదువుకోని ముజఫర్ అన్సారీని (కల్లేభాయ్) పిహెచ్‌డి విద్యార్థులకి గైడ్‌గా నియమింపబడటం అతడి అసాధారణ ప్రజ్ఞకు నిదర్శనం. అట్ట మీది కథలో రష్యన్ విప్లవం (1917) తర్వాత అక్కడ కొన్ని రంగాల్లోనూ సాధించిన సామాజిక మార్పును పూర్తిగా నివేదించింది. సమాజానికి ఉపయోగపడే అనేక విషయాలను జనరంజకంగా పదం గురించి చెప్పి మెప్పిస్తున్న అంకిత్ ఛడ్డా ప్రయత్నం అభినందనీయం.

- టి.సత్యనారాయణమూర్తి, విశాఖపట్నం

ఆకట్టుకున్న శ్రీశ్రీ కథ

6-11-2016 నాటి స్నేహలో శ్రీశ్రీ గారి 'ఒసే తువ్వాలు అందుకో' కథ చదవగలిగే మహాదవకాశాన్ని కలిగించారు. ఎర్ర బంగారం కుంకుమ పువ్వు గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం.

- నేమాన సుభాష్ చంద్రబోస్, విశాఖపట్నం



టెన్నిస్ యువరాణి

ఈవారం స్నేహలో ప్రచురించిన టెన్నిస్ యువరాణి స్టోరీ మమ్మల్ని ఎంతో ఆకట్టుకుంది. యుబ్‌రాణీ బెనర్జీ మారుమూల కుగ్రామంలో పుట్టి పట్టుదల, ప్రణాళికతో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్న ఆశయం హర్షించదగ్గది. 'జనం పదం పాదం కలిస్తే జానపదం' అనే దానిలో మన దేశంలోని నృత్య రీతులన్నింటి గురించి వివరించడం ఎంతో బాగుంది. తమిళ చిత్ర సీమలో నటిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా నేపథ్యగాయనిగా పేరు తెచ్చుకున్న యాండ్రియా టాలీవుడ్‌లోనూ పేరు తెచ్చుకోవడం అభినందనీయం.

-పోలినేని తిరుపతయ్య, ఒంగోలు

వింతగా అనిపించింది

పెన్సిల్‌తో మలిచేయ్‌లో సిరాజుద్దీన్ కమల్ బచ్చా పెన్సిల్‌తో తయారుచేసిన ఆకాశ హర్మ్యాలు మమ్మల్నెంతో అబ్బురపరిచాయి. వింత లోకంలో జపాన్‌కు చెందిన కమెడియన్ డైమావో కొసాక పికోటారో పాత్రతో సైగలతో చేసిన 45 సెకన్ల పాట యూట్యూబ్‌లో లక్షల మంది వీక్షించడం వింతగా అనిపించింది.

- కావలి శ్రీనివాసులు, నెల్లూరు.

నాపేరే యాండ్రియా

స్టార్ పేజీలో ప్రచురించిన యాండ్రియా గురించి చాలా విషయాలు తెలుసుకున్నాం. పొంగోలిన్ గురించి ఎన్నో విషయాలు తెలిపినందుకు అభినందనలు. కనుమరుగైన దస్తంగోయ్ కళకు ప్రాణం పోస్తున్న అంకిత్ ఛడ్డాకు హ్యాట్సాఫ్. కార్పొరేట్ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజల మనోభావాలను దస్తంగోయ్ భాషలో ప్రభుత్వానికి చేరవేసే ప్రయత్నం ఎంతో గొప్పది. పీహెచ్‌డీలకు గైడ్, సమతా రాజ్యం సాంస్కృతిక వికాసం, టెన్నిస్ యువరాణి, నవ్వుల్-పువ్వులు చాలా బాగున్నాయి.

- టి.కుమార్, తిరుపతి

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

సకల సద్గుణాల చైతన్యశీలి

గంగమ్మ నిరంతర కష్టజీవి అయిన దళిత మహిళ (హరిజన స్త్రీ). ఏ మాత్రం అక్షర జ్ఞానం లేని పురాతన వ్యక్తి గంగమ్మ. ఆమె చూడటానికి నల్లగా, పొడవుగా, బక్క చిక్కి ఉండే ఆకారం. కానీ ఆమె అజ్ఞాత మానసిక వికాసం వర్ణించలేం. గంగమ్మలోని అత్యున్నత మానవతా విలువలు ఆమెలోని సంస్కారం, కృతజ్ఞతా భావం అక్షరాలలో రాయాలంటే నా భాషా పరిజ్ఞానం చాలదు. మాతృత్వాన్ని మరిపించే ప్రేమ, దయ, నిస్వార్థ సేవ మొదలైన సద్గుణాల రాశి గంగమ్మకు అక్షర జ్ఞానం అసలు లేదు. పొలాల గట్లపై పచ్చిగడ్డిని, ఆకు కూరల్ని కోసి అమ్ముకుని పిల్లల్ని పోషించుకునేది. ఆకు కూరల్ని గంపలో వేసుకుని పాలకొల్లులో మా ఇళ్లకు వచ్చి అమ్ముకునేది. మా ఇంటి దొడ్డి గుమ్మం వైపు నుంచి లోపలికి వచ్చేది. ఏమి పెట్టినా తినేది కాదు. టీ ఇస్తే మాత్రం సంతోషంగా పుచ్చుకునేది. టీ పుచ్చుకున్నాక నాకు ఏదైనా పని చెప్పమ్మా అనేది. పనేముంది గంగమ్మా? పొద్దుటి నుండీ తిరిగి, తిరిగి వచ్చావు గదా? ఇంటికి వెళ్లు తొందరగా.. అని చెప్పి నేను ఇంట్లోకి వచ్చేసి, నా పనిలో నేను ఉండేదాన్ని. తర్వాత ఎప్పుడో నేను దొడ్డి వైపుకి వెళ్లినప్పుడు చూస్తే... మా దొడ్డిలో గేదెను కట్టేసే పాక చుట్టూ తుడిచి, అద్దంలా శుభ్రం చేసి నాకు కనిపించకుండా వెళ్లిపోయేది. 1971లో మా ఇంటి పనుల కోసం సగం సగం ముక్కలైపోయిన ఇటుకలను మా అమ్మాయిలు చిన్న ముక్కలుగా కొట్టేవారు. ఆ సమయానికి గంగమ్మ వస్తే మా పిల్లల దగ్గర కూర్చుని సంతోషంతో కబుర్లు చెపుతూ తను కూడా ఇటుక ముక్కలు కొట్టేది. గంగమ్మను అన్నం తినాలని గట్టిగా అడిగితే మజ్జిగ అన్నం ఉంటే పెట్టు చాలు అనేది. ఒకసారి ఎప్పుడో ఇంట్లో మజ్జిగ అయిపోయినవి. గంగమ్మా మజ్జిగ అయిపోయింది ఏం చేయాలా అని ఆలోచిస్తుంటే 'అమ్మా! మరి అన్నంలో కొంచెం ఉప్పు వేసుకుని నీళ్లు పోసి అన్నం గట్టిగా పిసికి తింటే ఎంత కమ్మగా ఉంటుందో చూడు. నువ్వు తిని చూడు. నీక్కూడా తెలుస్తుంది.' అని చెప్పింది. గంగమ్మ సలహా నాకు అప్పుడప్పుడూ బాగా ఉపయోగపడింది. గంగమ్మ అప్పుడప్పుడూ ఎంతో విలువైన నిత్య జీవన సత్యాలు, ఉపాయాలు చెబుతుండేది. ఆమె నాకు జీవన మార్గంలో అజ్ఞాత గురువు.



మా అమ్మగారు పిల్లలకు ఏమైనా పిండి వంటలు, స్వీట్లు వగైరా చేసి పంపితే.. అవి గంగమ్మకు తినమని పెట్టినప్పుడల్లా కోపంతో నన్ను హెచ్చరించేది.

'మా బాబు తనకున్నదంతా ప్రజలకు అర్పించేసాడు. పిల్లలకు ఏం పెడతావు? మీ అమ్మ పిల్లల కోసం చేసి పంపినవి కూడా లేకుండా.. పిల్లల నోటి దగ్గరవి మాకు పెట్టేస్తావా?' అని చాలా కోపంగా చెప్పేది. ఆమె హెచ్చరిక, ఆ మాటలలోని మమకారం, ఆమె హృదయం, మాతృత్వానికే ప్రతిరూపం. ఏం తినిందో ఏమోనని బక్కచిక్కిన గంగమ్మకు... మా అమ్మగారు చేసి పంపినవి తినిపించాలని నా ఆశ. అల్లూరి గార్ని (నా భర్తకి దూరాన్నుండే చూచుకొని తృప్తిపడేది. గంగమ్మ జన్మస్థలం తూర్పుగోదావరి జిల్లాలోని తాటిపాక అనే గ్రామం దగ్గర ఉన్న కనకాయలంక. అక్కడ వరదలు వచ్చినప్పుడు తల్లిదండ్రులతో కలిసి పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని వడలవానిపేటలో (హరిజనపేట) నివసించింది. గంగమ్మకు ఐదుగురు సంతానం. భర్త చనిపోతే ఐదుగురు పిల్లలను అష్టకష్టాలు పడి కఠోర శ్రమతో తన కష్టార్జితంతోనే పెంచుకున్నది. ఇద్దరు కూతుళ్లు, ముగ్గురు కొడుకులు. పెద్ద కూతురు పాలపర్తి లక్ష్మమ్మ, భర్త సుబ్బారాయుడు. ఆమెది నర్సాపురంలోని పాలపర్తిపేట (హరిజనపేట). రెండో కూతురు గెడ్డం సావిత్రి, భర్త కొర్లపాటి. పెద్ద కొడుకు పినిపే సాంబమూర్తి భార్య మునెమ్మ. రెండో అబ్బాయి పినిపే పుల్లయ్య భార్య మాణిక్యం, మూడో కుమారుడు పినిపే రామ్మూర్తి భార్య లక్ష్మమ్మ.



గంగమ్మ పెద్ద కూతురు పాలపర్తి లక్ష్మమ్మ అత్తగారి ఊరు నర్సాపురంలోని పాలపర్తిపేట (హరిజనపేట అది). ఎంతోమంది దేశభక్తులకు, త్యాగధనులకు కన్నతల్లి వలె ఆశ్రయం ఇచ్చిన విప్లవ గడ్డ ఆ పేట. గంగమ్మ కూతురు కోసం అక్కడికి వెళ్లినప్పుడు వారి జీవితాలను ఆరాధించేది. శ్రమ జీవుల సంక్షేమం కోసం ప్రాణాలే ధార పోసిన మహనీయుల కష్టాలు తెలుసుకుంటూ చలించిపోయేది గంగమ్మ. కరుణామయి గంగమ్మ చివరి రోజులలో చిన్న కూతురు సావిత్రి ఇంటిలోనే కన్ను మూసింది. నేను కడసారి గంగమ్మను చూడటానికి వెళ్లినప్పుడు ఎముకల గూడులా మంచానికి అంటుకుపోయి ఉంది. నన్ను చూసి... 'నువ్వు వెళ్లిపోతే ఇక రావు... రావు...' అని ఏడ్చింది. మా సంసారం పాలకొల్లు నుండి ఏలూరు వెళ్లాల్సి వచ్చింది. అందుకే గంగమ్మకు దూరమయ్యాను. గంగమ్మకు ఏ చిన్నసేవ చేయలేకపోయాననే బాధ ఇప్పటికే నన్ను వెంటాడుతూనే ఉంది. గంగమ్మ జాకట్టు తొడుక్కునేది కాదు. తెల్లని పాత చీర పైకి దోపేసుకుని, పమిట చెంగు మెడ చుట్టూ తిప్పుకుని, చీరకట్టులో ముందుకి దోపేసుకునేది. ఎప్పుడూ గంప చంకన పెట్టుకుని, నల్లగా పొడవుగా, ఎముకల గూడులా ఉండే గంగమ్మ రూపం సకల సౌందర్యరాశిగా నా కళ్లలో ఎప్పుడూ తిరుగుతూనే ఉంటుంది. శ్రమ శక్తికి ప్రతిరూపంగా ఆమె సహజ సౌందర్యం, దానినే శ్రమైక జీవన సౌందర్యం అన్నారు మహాకవి శ్రీశ్రీగారు. నిరంతర శ్రమ జీవులు, మట్టిలో మాణిక్యాలైన దళితులైన (హరిజనులు) గంగమ్మ వర్గాలను అంటరానివారని దూరంగా పెట్టిన మానవ సమాజమే అంటరాని, అనాగరికమైనదని చెప్పాలి.

\- అల్లూరి మన్మోహిని

నేను కీర్తి

సరదాగా బాలనటిగా చేసి... సీరియస్‌గా ఫ్యాషన్ డిజైనింగ్‌లోకి మారి చివరకు మళ్లీ నటననే ప్యాషన్ చేసుకుంది కీర్తి సురేష్. తండ్రి నిర్మాత, తల్లి నటి అందుకేనేమో సినిమా, నటన చిన్నప్పటి నుంచే తమింటి మాటలు, ఆటలు అయిపోయాయి. కీర్తి నటన గురించి 'నేను శైలజ' చిత్రం బాగా చెబుతుంది. తెలుగే కాదు మలయాళీ, తమిళ్ చిత్ర సీమల్లోను స్టార్ హీరోలకు ఫేవరెట్ స్టార్. ఇక అభిమానుల గురించి చెప్పాల్సిందేముంది... తన నటనకు ముగ్ధులైన తమిళ అభిమానులు ఏకంగా గుడినే కట్టేస్తున్నారు. ఖుష్బూ, నమిత, హన్సికల తర్వాత ఇలా ఆరాధ్య తారగా మారిపోయింది. అదీ ఒక్క ఏడాది చిత్రాలతోనే. ప్రస్తుతం 'రెమో వస్తున్నాడు'తో మరోసారి మన ముందుకు రాబోతోంది కీర్తి సురేష్.

● కీర్తి సురేష్‌ది తమిళనాడులోని చెన్నై.

– తండ్రి సురేష్ కుమార్ మలయాళ ప్రొడ్యూసర్. తల్లి మేనక నటి.

● కీర్తి అక్క రేవతి విఎఫ్ఎక్స్ నిపుణురాలు. ఆమె కూడా ఫరాఖాన్ ప్రొడక్షన్ హౌస్ 'రెడ్ చిల్లీ' లో పనిచేసింది.

● ఎలిమెంటరీ విద్యను చెన్నైలో, హైస్కూల్ విద్యను తిరువనంతపురంలోని పట్టం కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పూర్తి చేసింది. చెన్నై పెరల్ అకాడమీలో ఫ్యాషన్ డిజైన్ పూర్తి చేసింది.

● కీర్తి ఫ్యాషన్ డిజైనర్‌గా కొన్ని రోజులు స్కాట్‌లాండ్, లండన్‌లోనూ చేసింది.

● సురేష్ కుమార్ (తండ్రి) ప్రొడక్షన్‌లో తీసిన పైలట్ (2000), అచనేయనెనికిష్టం (2001), కుబేరన్ (2002) మలయాళ చిత్రాలలో బాలనటిగా (8–10 ఏళ్ళు) నటించింది కీర్తి.

● 2004–05లో సంతాన గోపాలం, కృష్ణ కృపా సాగరం అనే బుల్లితెర సీరియల్స్‌లోను నటించింది.



● తనకు చిన్నతనం నుంచి ఫ్యాషన్ డిజైనర్ కావాలని కోరిక ఉన్నందున తర్వాత 2013 వరకు రంగుల ప్రపంచానికి దూరంగా ఉంది.

● 2013లో ప్రియదర్శన్ దర్శకత్వంలో హార్రర్ కామెడీ చిత్రం 'గీతాంజలి'లో ప్రధాన పాత్ర పోషించింది.

● 2014లో మంచి వసూళ్లను అందించిన రఫీ దర్శకత్వంలోని 'రింగ్ మాస్టర్' చిత్రంలో నటించింది. ఇందులో అంధురాలి పాత్రకు జీవం పోసింది. ఆ సంవత్సరంలోనే అనేక చిత్రాలు చేసింది. కేవలం మలయాళంలోనే కాకుండా తమిళం, తెలుగు భాషల్లోనూ చేయడానికి సిద్ధమైంది కీర్తి.

● తమిళంలో ఎల్.విజయ్ దర్శకత్వంలోని రొమాంటిక్ కామెడీ చిత్రం 'ఇందు ఇనా మాయం' అనే చిత్రం మొదటగా విడుదలైంది.

● మలయాళం, తమిళ భాషల్లో బిజీగా ఉన్న కీర్తి అదే సంవత్సరం తెలుగులో 'ఐనా నీవు ఇష్టం' సినిమాతో తెరంగేట్రం చేసింది.

● 2015లో అచ్చమైన తెలుగింటి అమ్మాయిలాగున్న కీర్తి 'నేను శైలజ' నంటూ తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి తెలుగింటి అమ్మాయి అయిపోయింది.

● 2016లో తమిళ రొమాంటిక్ కామెడీ చిత్రం బక్కియరాజ్ కన్నన్ దర్శకత్వంలో వచ్చిన 'రెమో' చిత్రంలో శివకార్తికేయన్ సరసన నటించింది. ఈ సినిమా అనువాదంతో తెలుగులో విడుదలకు సిద్ధమవుతుంది.

2017లో తెలుగు చిత్రం 'నేను లోకల్', తమిళచిత్రాలు భైరవా, పాంబు సటై, తానా సెరెందా కుట్టం విడుదలకు సిద్ధమవుతున్నాయి.

● కీర్తిని అనేక అవార్డులు వరించాయి. 2014లో 'బెస్ట్ న్యూ ఫేస్ ఆఫ్ ది ఇయర్ ఫిమేల్' కింద ఆసియన్ ఫిల్మ్ అవార్డు (గీతాంజలి), బెస్ట్ ఫిమేల్ డెబ్యూ కింద సౌత్ ఇండియన్ ఇంటర్‌నేషనల్ మూవీ అవార్డు (గీతాంజలి), సహనటిగా వయలార్ ఫిల్మ్ అవార్డు (గీతాంజలి, రింగ్ మాస్టర్), 2015లో బెస్ట్ ఫీమేల్ రైజింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్ కింద ఎడిసన్ అవార్డు (ఇదు ఎనా యాయం), 2015 బెస్ట్ డిబెట్ నటిగా సీమా అవార్డు (ఇదు ఎనా మాయం) వరించాయి.

● తండ్రి సురేష్ కుమార్, మోహన్‌లాల్ ఇద్దరూ కలిసి త్రివేండ్రంలో చదువుకున్నారు. కలిసే ఫిల్మ్ కెరీర్‌ను ప్రారంభించారు. కీర్తికి ఇలా కూడా నటనలో మంచి టిప్స్ అందాయి.

● తొలి చిత్రం గీతాంజలికి తండ్రే ప్రొడ్యూసర్. మోహన్‌లాల్ హీరో. ఆ సమయంలో ఫ్యాషన్ డిజైనర్‌గా లండన్‌లో చదువుకుంటున్న కీర్తిని కథానాయికగా ఎంచుకునే ఆలోచనను మోహన్‌లాల్ ఇష్టపడ్డారు.

● కీర్తి పాత్రల్ని ఎంచుకునే పద్ధతి విభిన్నంగా ఉంటుందట. మొదటగా పాత్ర లక్షణాలన్నీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆ పాత్ర సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేదైతేనే చేస్తుందట.

● తొడారీ చిత్రంలో కీర్తి పాత్ర చాలా సింపుల్‌గా, అమాయకురాలిగా ఉంటుంది. ఆ పాత్ర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

– ఇహశ్రీ

నవ్వుల్ - పువ్వుల్

సార్ నిద్రపోయాడు

తండ్రి: స్కూల్ నుండి ఇంత లేటుగా వచ్చావేం?

కొడుకు: మా సార్ నిద్రపోయాడు.

తండ్రి: మరి సార్ నిద్రపోతే నీకెందుకాలస్యమైంది.

కొడుకు: ఆయన నిద్రలేచాక నన్ను లేపాడు.



ఎవరు కావాలి?

భార్య : మీకు మీ అమ్మ కావాలో, నేను కావాలో ఈ రోజే తేల్చి చెప్పండి.

భర్త: నాకు మీరిద్దరు వద్దు. టివిలో క్రికెట్ మ్యాచ్ కావాలి..!



ఒక్క నిమిషం



పీకలదాకా తాగి

బస్ ఎంక్వైరీ రూమ్ దగ్గరికి వెళ్లాడు.. సుబ్బారావు.

సుబ్బారావు : హైదరబాద్ నుంచి నెల్లూరుకు వెళ్లడానికి ఎంత టైం పడుతుందో చెబుతారా...?

రిసెప్షనిస్టు : 'ఒక్క నిమిషం' సార్...(టైమింగ్ డైరీ ఓపెన్ చేసింది)

సుబ్బారావు: థాంక్యూ ..మేడమ్.. (అంటూ వెళ్లిపోయాడు).

బుర్రకెక్కడంలేదే

సుబ్బారావు: ఏంటో.. ఈ చదువులు..ఎంత చదివినా బుర్రకెక్కడం లేదు.

లత: అవున్రా.. నాకూ అలానే ఉంది. వదిలేద్దామా..?

సుబ్బారావు: వద్దమ్మా తల్లీ.. మళ్లీ అంతా మర్చిపోతే ఎల్‌కేజీ నుంచి చదవాలి. అది నా వల్ల కాదు.

ఇదొక్కటే చాలు

షాపు యజమాని: మా స్వీట్ షాపులో పని చేయడానికి మీకున్న అర్హతలేంటి?

సుబ్బారావు: నాకు షుగర్ ఉంది సార్!

ఏమీ మిగల్లేదు

కొడుకు: నాన్నా! ఈ రోజుతో నా చదువు పూర్తయింది. అన్ని రకాల కోర్సులూ పూర్తి చేశాను.

తండ్రి: నా ఆస్తి కూడా పూర్తయింది. అన్ని రకాల అప్పులూ చేశాను.

అన్నంలోకి చికెన్

రాము: ఏంటి సార్...భోజనం అయ్యాక చికెన్‌ను విడిగా తింటున్నారు...?

సోము: ఏం చెయ్యమంటావ్... డాక్టర్ నన్ను అన్నంలోకి చికెన్ తినొద్దన్నారు. అందుకని...?

అల్లుడొచ్చి నెల

భర్త: కొత్త స్కూటర్ కొనివ్వండే పండక్కి రానంటే అల్లుడు గారికి కొనిచ్చాం కదా.. పండగవెళ్లి నెల రోజులైనా వెళ్లడేమిటి?

భార్య: కలర్ టీవీ కొనిచ్చే దాకా కదలడటండి అని చెప్పింది..

కిసుక్కు సిత్రం



ఎవడ్రా అద్దంలో ..

నాన్న అలాగే పట్టుకో వీడెవడో అద్దంలో దూరాడు. బయటకు లాగుతా..

నాకు నచ్చిన కార్టూన్

- జయవర్ధన్

తెలుగు సినిమాలో యాక్షన్‌ను గ్రాఫిక్స్ ఇరగదీస్తున్నాయి. ఫైట్‌ల్లో హాలీవుడ్‌ను దాటించేస్తున్నాయి. ఒకప్పుడు కర్రసాము కొట్లాట సీట్లకు కట్టేస్తే ఇప్పుడు గ్రాఫిక్స్ దూకుళ్లు సీట్ ముందుకు కూర్చుని చూసేలా చేస్తున్నాయి. మార్షల్ ఆర్ట్స్‌లో మేటి అయిన స్టార్ హీరోను, పక్కింటి అబ్బాయిలా తోచే కొత్త హీరోను, ఆఖరకు కమెడియన్‌ను కూడా హల్క్‌లా, సూపర్‌మేన్‌లా కామిక్ హీరోల బలాన్ని డిజిటల్‌గా ఇచ్చేస్తున్నాయి. ఒక దెబ్బకు వందమందిని పడేస్తున్న ఈ గ్రాఫిక్స్ మరీ ఎక్కువైనా మొహం మొత్తేస్తుంది. సగం నిడివి గ్రాఫిక్స్‌తో తెలుగు సినిమాలు వచ్చేస్తూ పటాలాల వీరోచిత పోరాటాన్నీ రక్తి కట్టిస్తున్నాయి. ఒకే ఒరలో రెండు కత్తుల్ని అమరుస్తున్న గ్రాఫిక్స్ ఫైట్‌లపైనే ఈ వారం అట్ట మీది కథ.

– అజయ్ కుమార్ వారాల
9502395077

అట్టమీది కథ

బాహుబలి

గ్రాఫిక్స్ ఫైట్‌లు

'ఒక్కొక్కడిని కాదు షేర్ ఖాన్.. ఒక్కసారే వందమందిని పంపు...' డైలాగ్ వింటే ఆ యాక్షన్ సన్నివేశం కళ్ల ముందే ప్లే అవుతూ అడ్రినలిన్ రష్‌ను అమాంతం పెంచేస్తుంది. కరవాలాల శబ్దాలకు తోడయ్యే విజువల్స్ ఓ సూపర్ హ్యూమన్ శక్తి స్థాయిల్ని ఐమ్యాక్స్ స్క్రీన్ అంత ప్రొజెక్ట్ చేస్తాయి. ఊకొట్టకుండా ఉలిక్కిపడేట్టు చేస్తాయి మరో సినిమాలోని ఫైట్లు. ఇంకో తెరపై తనకన్నా రెండు మూడు రెట్ల బరువున్న వ్యక్తిని తెలుగు హీరో అమాంతం పైకెత్తి విసిరేసి ఏం జరగన్నట్టు నిదానంగా ఇంకా చెప్పాలంటే అదో స్టైయిల్‌లో నడుచుకుంటూ వెళ్లిపోతుంటాడు లేదా కళ్లద్దాలని తుడుచుకుంటాడు. బాహుబలేమో ఎంతో సునాయాసంగా ఏదో చిన్న పిల్లలు గేమ్ పార్క్‌లో ఆడుతున్నట్టు.. మెడ నిటారుగా పెట్టి చూస్తే పట్టేస్తుందన్నంత ఎత్తులో ఉన్న జలపాత పర్వతాన్ని ఎక్కేస్తుంటాడు. ఇంకో సినిమాలో బాగా ఫ్రస్టేట్ అయిన ఓ పోలీస్ పాత్రధారి... కామెడీకే అయినా సూపర్ కాప్‌లా మారి కిల్‌బిల్ పాండే క్యాలిబర్‌ను చూపిస్తుంటాడు. ఇలాంటి వందల యాక్షన్ ఎపిసోడ్లు వేలాది విజువల్స్ చూస్తున్నంత సేపు సూపర్ హ్యూమన్‌లు మన సినిమా హీరోలన్నంతగా చూపిస్తాయి. మనకూ కామిక్ హీరోలున్నారని గొప్పగా చెప్పుకునేలా చేస్తున్నాయి. కామిక్ హీరోల వరకు ఎందుకు ఓ చిన్న ఈగతో విలన్ల ఆటకట్టించేయడం ఈజీ చేసేస్తున్నాయి. పాటల్లోను, మిగతా


రుద్రమదేవి
మగధీర



సన్నివేశాల్లోను వీఎఫ్ఎక్స్ మాయాజాలం తెలుగు తెరపై ఎప్పటి నుంచో ఉంది. కానీ సీజీఐ (కంప్యూటర్ జనరేటెడ్ ఇమేజెస్) గ్రాఫిక్స్ రంగ ప్రవేశం తర్వాత పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఫైట్లను యమా రక్తి కట్టిస్తున్నాయి. కె.వి.రెడ్డి, విఠలాచార్య వంటి మహామహులు విజువల్ ఎఫెక్ట్స్ అంటే ఏంటో భారతీయ సినిమాకు రుచి చూపించారు... దాన్ని పతాక సన్నివేశంగా మార్చేశారు. ఆంగ్లో-ఇండియన్ ఫొటోగ్రాఫర్ మార్కస్ బార్ట్లీ ట్రిక్ ఫొటోగ్రఫీ సాయంతో ఊహలోకాన్ని కళ్లెదుట నిలిపారు. కొన్ని సన్నివేశాలు హిచ్‌కాక్ కెమెరా మాయాజాలానికేం తీసిపోవు. బాపు చిత్రాల్లో ఇది మరింత వికాసం చెందింది. కెమెరా ట్రిక్స్ తర్వాత కంప్యూటర్ గ్రాఫిక్స్‌ను తెలుగు సినిమా యాక్షన్‌కు పక్కాగా వాడుకున్న దర్శకుల్లో కోడి రామకృష్ణ ముందు నిలిస్తే ఆ తర్వాత గుణశేఖర్, రాజమౌళి వంటి దర్శకులు మరో ఎత్తులో సీజీఐను వాడేస్తున్నారు. పూర్తి ఫాంటసీ చిత్రాలనే కాదు యాక్షన్ ప్రధానంగా సాగే పెద్ద హీరోల ప్రతి చిత్రంలో గ్రాఫిక్స్ లేని ఫైట్‌ను ఊహించలేం. గ్రాఫిక్స్ అంటే... కేవలం స్టంట్‌మెన్‌ల కేబుళ్లను, వైర్లను కనిపించకుండా చేసే సాధనంలా కాకుండా అమాంతం పెద్ద పెద్ద టవర్లను, బ్రిడ్జిలను కుప్పకూల్చేస్తున్న మాయాజాలానికి అందివచ్చాయి.

వాతావరణం

యాక్షన్ పార్ట్ చాలా గ్రిప్పింగ్‌గా ఉందని సినిమా రివ్యూల్లో కనిపిస్తుంటుంది. అంత గ్రిప్పింగ్‌గా ఉండాలంటే ఏం కావాలి? ముందు వీక్షకుణ్ని యాక్షన్ సన్నివేశానికి సంసిద్ధం చేయాలంటే ఏం కనబడాలి? వాతావరణం... తుఫాన్ ముందు నిశ్శబ్దం అయిపోయే వాతావరణం, ఒక్కసారిగా అలజడి రేగే వాతావరణం... దుమ్ము, ధూళి పైకి లేచే షాట్ నుంచి ఇసుక రేణువులు కూడా గంభీరంగా వైబ్రేట్ అయ్యే షాట్ వరకు... హీరో, విలన్లు బీభత్స రసాన్ని టన్నుల కొద్దీ పెల్లుబికిస్తూ యుద్ధం చేసుకునే వాతావరణం కావాలంటే చుట్టూ వున్న శిథిల భవంతులు, కార్ఖానాలు... అకస్మాత్తుగా కురిసే వర్షపు జల్లులు... ఉరుములు, మెరుపులు... హీరో పిడికిలి బిగిస్తే పైకి తేలే నరాలు, విలన్ పట్టు పడితే మెలి తిరిగే కండరాలు... అరచేత్తో కారుపై చరిస్తే ముందు టైర్లు రెండు విసురుగా విడిపడటాలు... ఇనుప రాడ్డును అడ్డేస్తే ఆకాశాన్ని అంటే లారీలు... గ్రాఫిక్స్ వీటన్నింటినీ సులువు చేసేశాయి. ఉన్నట్టుండి యాక్షన్ ఎపిసోడ్‌లోకి నెట్టేస్తున్నాయి. యాక్షన్ సినిమాలకు ఓ ట్రెండ్ సెట్ చేశాయి. సీక్వెల్స్‌కు కావాల్సినంత విజువల్ బలాన్నిస్తున్నాయి. ఏడాదిలో వందకు పైగా తెలుగు చిత్రాలు నిర్మిస్తుంటే వాటిలో 40 చిత్రాలకు గ్రాఫిక్స్ మెరుగులుంటున్నాయి. పాటలు, యాక్షన్ పార్ట్‌లోనే ఎక్కువ ఉపయోగిస్తున్నారు.

పచ్చ గదిలోనే యాక్షనంతా...

పర్వతాలను, వేర్‌హౌజ్‌లను ఆఖరకు ఓ ఫ్లై ఓవర్ రెయిలింగ్‌నూ ఓ సెట్‌లో ఊహించేస్తారు. ఫ్లోరే కాదు గోడలు, సీలింగ్ అంతా పచ్చటి కార్పెట్‌తో పరిచేస్తారు. అక్కడ హీరో, విలన్లు కొట్టుకుంటారు. మిగతా వాతావరణాన్నంతా కంప్యూటర్‌లో జోడిస్తారు. సాధారణంగా వర్చువల్ బ్యాక్‌గ్రౌండ్స్‌కు సహకరించేందుకు పచ్చరంగు అవకాశాన్నిస్తుంది. కొన్నిసార్లు నీలి రంగు తెరల్ని కూడా వాడతారు. గ్రీన్ రూమ్‌లుగా పిలిచే ఈ సెట్‌లలో సాధారణ స్టంట్ ఎక్విప్‌మెంట్‌తో ఫైట్‌ను షూట్ చేస్తారు. దాని తర్వాత క్రోమా కీయింగ్ ద్వారా డిజిటల్ డొమైన్‌లో ఎడిట్ చేస్తారు. ఇక్కడే గ్రాఫిక్స్‌ను జతచేస్తారు. కీయింగ్ అంటే ఒక రంగును లేదా దాని తీక్షణతను ఎలక్ట్రానిక్ ఇమేజ్ నుంచి వేరుచేసి దాని స్థానంలో వేరే ఇమేజ్‌ను జోడిస్తారు. అంటే చిత్రించిన సన్నివేశంలోని పచ్చరంగునంతటిని వేరే ఇమేజెస్‌తో (చెట్లు, గుళ్లు, గోపురాలు, పురాతన కోటలు, భవంతులు, ఇసుక, తుప్పు... ఇలా దేనితోనైనా) మార్చేసుకోవచ్చు. అవే గ్రాఫిక్స్ అంటే. కలర్ కీయింగ్‌కు ఏ రంగునన్నా వాడొచ్చు కానీ తీక్షణత ఎక్కువున్న పచ్చ రంగునే వాడటానికి కారణం దానిలోని కాంట్రాస్టే. అది వేరే రంగుల్ని, వస్తువుల్ని తేలిగ్గా వేరు చేసేందుకు ఉపయోగపడుతుంది. పచ్చ రంగు వస్తువులు, వస్త్రాలు ధరిస్తే కనుక నీలి రంగు సెట్‌ను వేస్తారు.

యాక్షన్ స్టూతేం కాదు

సీజీఐ గ్రాఫిక్స్ సినిమాల్లోకి ప్రవేశించి నాలుగు దశాబ్దాలవుతోంది. పాశ్చాత్య సినిమా 'వెస్ట్ వరల్డ్' (1973)లోని రోబోట్ గన్‌స్లింగర్ పీవోడబ్ల్యు లేదా పౌ (పాయింట్ ఆఫ్ వ్యూ) షాట్లకు తొలుత సీజీఐను వాడారని ఎక్కువ మంది సినీ పండితులు అంగీకరిస్తారు. ఆ తర్వాత మూడేళ్లకు వచ్చిన 'ఫ్యూచర్ వరల్డ్' చిత్రంలో 3డి ఎలిమెంట్స్‌ను రెండర్ చేసిన పాలిగోనల్ మోడళ్ల ఆధారంగా రూపొందించారు. కానీ అవేమీ పెద్ద అలజడేం రేపలేదు. వాస్తవికతకు చాలా దూరంగా ఒకప్పటి గ్రాఫిక్స్ సన్నివేశాలుండేవి. తొలుత బొమ్మల

వీఎఫ్ఎక్స్ క్లాసిక్స్

పాత సినిమాల్లో యాక్షనంటే మల్ల యుద్ధం, కర్రసాము, కత్తిసాము, కుస్తీ పట్లు, గుర్రపు స్వారీలుండేవి. వీటి చిత్రీకరణను ఆ తరంలో అప్పటి సాంకేతిక స్థాయిని లెక్కల్లోకి తీసుకుని చూస్తే వహ్వా అనిపిస్తుంది. ఇద్దరు ఎన్టీఆర్‌లు తెరపై ఎలా తలపడుతున్నారో అస్సలు అర్థం కాదు ప్రేక్షకులకు. కేవలం కెమెరా, ఫిల్మ్ నెగటివ్‌ల ట్రిక్కులతో వాటిని మంచి బిగువుతో తీశారంటే నమ్మలేం. మరో చిత్రంలో కత్తి కాంతారావు గుర్రపు స్వారీ వేగాన్ని, చేజ్‌ల్ని ఎలా కెమెరాలో బంధించారనే విషయమూ ప్రశ్నార్థకంలో పడేస్తుంది. అలాగే కృష్ణ పల్టీలు కొడుతూ విలన్ మూక మీదకు దూకే సీన్లు చప్పట్లు కొట్టిస్తాయి. ఇప్పుడైతే కంప్యూటర్లున్నాయి గానీ అప్పుడు వీటిని ఎలా తీయగలిగారనే సందేహం చాలామందికి ఉంటుంది. ఈ అతిశయాన్ని రేపడమే అప్పటి దర్శక, సాంకేతిక నిపుణుల ప్రతిభకు నిదర్శనం. ఫిల్మ్‌ను కత్తిరించి వేర్వేరు ఫ్రేముల్ని జోడించి ఒకే నటుడితో ద్వంద్వ యుద్ధం చేయించేశారు. ముందే చిత్రీకరణ అయిన ప్రయాణం లేదా చేజ్ ఫుటేజ్‌ను తెరలపై ప్రొజెక్ట్ చేస్తూ ముందుకు వెళ్లకున్నా కూడా గుర్రాన్ని దౌడు తీయిస్తున్నట్టు చూపడం, కార్ చేజ్‌ల స్టంట్లను చేయించడం మామూలు ఆలోచన కాదు. ఎంతో సింపుల్‌గా అనిపించినా దానిలోని టెక్నికల్ విషయాలకు మంచి మార్కులే పడతాయి. ఇవీ అప్పటి విజువల్ ఎఫెక్ట్స్. ఇప్పటి గ్రాఫిక్స్ వీటిని మరింత నాటకీయంగా మార్చేసి వాస్తవానికి, కృత్రిమానికి తేడా కనిపెట్టలేనంతగా అసాధ్యాన్ని సుసాధ్యం చేసేశాయి. ఓ రకంగా అప్పటి స్పెషల్ ఎఫెక్ట్స్, ఎడిటింగ్ స్కిల్స్ ఊహాలోకాన్ని మరింత వైవిధ్యంగా, విభిన్నంగా తెరకెక్కించడంలో, యాక్షన్‌ను కొత్త కోణంలో పదునెక్కించడంలో భావి తరాలకు స్ఫూర్తినిస్తాయి. ఇప్పటి గ్రాఫిక్స్ తరానికి సరికొత్త రంగాన్ని సృష్టించిపెట్టాయి.

బాహుబలి గ్రాఫిక్స్ మాయ

సినిమాల్ని ఇష్టపడట్టు ఆసక్తి చూపినా ఆ తర్వాత మొహం మొత్తేసింది. సాధారణ ప్రేక్షకుడు ఏది గ్రాఫిక్స్ ఏది వాస్తవమో జడ్జ్ చేసే స్థాయిలోనే అవి ఉండేవి. 1983లో వచ్చిన జపనీస్ యానిమే చిత్రం 'గోల్గో 13' సీజీఐను వాస్తవికతకు దగ్గర చేసినదిగా పేర్కొనొచ్చు. సీజీఐ యాక్షన్‌తో నిండిపోయిన తొలి చిత్రంగా పిక్సార్ ఫిల్మ్స్‌కు చెందిన 'ట్రాన్'లో తొలిసారి పూర్తి కంప్యూటర్ 3డి సన్నివేశాల్ని, నిజ పాత్రలతో రూపకల్పన చేశారు. ఆ తర్వాత ఎన్నో హాలీవుడ్, జపనీస్ చిత్రాల్లో కంప్యూటర్ గ్రాఫిక్స్ స్థాయి మారిపోయింది. అవతార్ వంటి చిత్రాల్లో వాస్తవ ప్రపంచంలో తిరుగుతున్న అనుభూతిని కలిగించేంత అభివృద్ధి జరిగింది. యాక్షన్ చిత్రాల స్థాయి మరో ఎత్తుకు దూసుకుపోయి సూపర్ మేన్ నుంచి అవేంజర్స్ వరకు ఎన్నో కామిక్ పాత్రల్ని నిజమైన సూపర్ హీరోలుగా నమ్మేంతగా ప్రేక్షకులను భ్రమకు లోను చేస్తున్నాయి గ్రాఫిక్స్. మన తెలుగు సినిమాల్లోను తొలుత యాక్షన్ పార్ట్‌ల్లో గ్రాఫిక్స్ అడపాదడపా జోడించినా కొంచెం కృతకంగా తోచేది. ఒక్కోసారి కీలక యాక్షన్ సన్నివేశాల్ని పేలవం చేసేసేవి. కానీ ఇక్కడ కూడా సాంకేతిక నిపుణులు పెరగడంతో హాలీవుడ్ స్థాయితో పోల్చుకునే యాక్షన్‌ను, ఫైట్లను ఇప్పుడు చూస్తున్నాం. వీఎఫ్ఎక్స్‌లో మంచి ప్రతిభావంతులు, నిపుణుల జట్టు ఎన్నో అవార్డులను కొల్లగొట్టడం చూస్తున్నాం. అంతర్జాతీయ గ్రాఫిక్స్ రంగంలో వారి ముద్ర కనిపిస్తోంది. రాహుల్ నంబియార్, శ్రీనివాస మోహన్ వంటి పేర్లు అంతర్జాతీయ ఎరెనాపైనా వినిపిస్తున్నాయి.

వీఎఫ్ఎక్స్ అంతా గ్రాఫిక్సేనా

రోటోస్కోపింగ్, రే ట్రేసింగ్, ఫొటోగ్రామెట్రీ వంటి పదాలు చాలా కొత్తగా అనిపిస్తాయి. అందుకే ఏది అద్భుతంగా అనిపించినా వెంటనే గ్రాఫిక్స్ బాగున్నాయని అనేస్తాం. వీఎఫ్ఎక్స్ అంతా కూడా గ్రాఫిక్స్ కాదు. కానీ ఇప్పుడు గ్రాఫిక్సే విజువల్స్‌ను డామినేట్ చేసేస్తున్నాయి. భౌతిక ప్రపంచంలోని డిజిటల్ స్పేస్‌లోకి ఎత్తుకెళ్లిపోయి

విజువల్స్ మాయాజాలంలో పడేస్తున్న సీజీఐ ఎక్కువవడం కొన్ని సందర్భాల్లో మిగతా స్పెషల్ ఎఫెక్ట్స్‌ను తక్కువ చేస్తున్నా కొన్నిసార్లు మాత్రం కొన్ని రిస్క్‌ల్ని తగ్గిస్తున్నాయి. అందుకే ఇప్పుడు గ్రాఫిక్స్‌ను ఫిజికల్ స్టంట్లను, సెట్లను జోడిస్తూ కొత్త వాతావరణాన్ని రూపుదిద్దుతున్నారు. అంతా గ్రాఫిక్స్ మీదే ఆధారపడితే మాత్రం విమర్శలు ఎదురవుతున్నాయి. యుద్ధ సన్నివేశాలప్పుడు వేలాదిమంది సైనికులు తలపడటాన్ని చూపించేటప్పుడు 'మాస్సివ్' వంటి సాఫ్ట్‌వేర్‌ను వాడతుంటారు. కొంతమంది జూనియర్ ఆర్టిస్టుల నకళ్లను వేలాదిగా చేసి ఓ భారీ సైన్యాన్ని అవి కళ్లెదుట నిలుపుతాయి. గుర్రాలు, ఏనుగులు ఇతర జంతువుల్ని గ్రాఫిక్స్‌లోనే చేయడం ద్వారా బడ్జెట్, ప్రాక్టికల్ ఇబ్బందులు, జీవకారుణ్య చట్టాలు ఇతరత్రా విషయాల నుంచి రిలీఫ్ ఇస్తాయి. కానీ ఇది శృతి మించి ఒక్క ప్రధాన నటుడు తప్ప మిగతా సన్నివేశాన్నంతా గ్రాఫిక్స్‌లోనే చిత్రీకరించి పచ్చగదికే షూటింగ్ పరిమితమవడం వల్ల జూనియర్ ఆర్టిస్టులు, ఇతర సినిమా ఆధారిత రంగాలకు నష్టం వాటిల్లుతోంది. సెట్‌లు వేసే కళాకారులు, ఇంజినీర్లపై ఎక్కువ ప్రభావం పడుతోంది. స్టంట్ మాస్టర్లు, కొరియోగ్రాఫర్లు, స్టంట్‌మెన్‌ల పాత్ర తగ్గిపోతోంది. సెట్‌లు వేసే కళాకారులు, ఇంజినీర్లపై ఎక్కువ ప్రభావం పడుతోంది. స్టంట్ మాస్టర్లు, కొరియోగ్రాఫర్లు, స్టంట్‌మెన్‌ల పాత్ర తగ్గిపోతోంది. సెట్‌లు వేసే కళాకారులు, ఇంజినీర్లపై ఎక్కువ ప్రభావం పడుతోంది. స్టంట్ మాస్టర్లు, కొరియోగ్రాఫర్లు, స్టంట్‌మెన్‌ల పాత్ర తగ్గిపోతోంది. సెట్‌లు వేసే కళాకారులు, ఇంజినీర్లపై ఎక్కువ ప్రభావం పడుతోంది. స్టంట్ మాస్టర్లు, కొరియోగ్రాఫర్లు, స్టంట్‌మెన్‌ల పాత్ర తగ్గిపోతోంది. వాస్తవానికి అసాధ్యంగా తోచే సన్నివేశాల రూపకల్పన కూడా వీక్షకుల మెప్పును పొందలేకపోతున్నాయి. మరో రకంగా యాక్షన్ ఎపిసోడ్‌లపై నెగటివ్ ప్రభావాన్ని చూపుతున్నాయి. హైపర్ రియాలిటీ, సెన్స్‌కు అందని భారీతనం గందరగోళంలో పడేస్తున్నాయి.

అదనపు బలమా.. ఆకర్షణంతా అదేనా

కథా కథనాలకు తగ్గట్టు ఏ కొండ చరియ మీదో ప్రవాహం మధ్యలోనో ఓ ఫైట్‌ను చిత్రీకరించాలి. లొకేషన్ స్కౌటింగ్‌ల్లో అలాంటి ప్రాంతాలు దొరికినా కూడా అక్కడ చిత్రీకరణ అసాధ్యమవుతుంది. ఖర్చు భారీగా పెరిగిపోతుంది. అందుకే సీజీఐలో ఆ వాతావరణాన్ని సృష్టించి ఫిల్మ్ సిటీల్లో చిన్నపాటి సెట్‌లు వేసి మొత్తం ఫైట్‌ను తీసే అవకాశం దొరుకుతోంది. చిన్న కొండపై తీస్తే దాన్నో పర్వతంలా మార్చేసుకునే వెసులుబాటు... నీటి తుంపరల్లో నలుగురితో తలపడితే దాన్ని తుపానులో వందమందిని ఎగరేస్తున్నట్టు చేసే అవకాశం సీజీఐ ఇస్తోంది. రిస్కీ షాట్లు, సన్నివేశాలు, ఎపిసోడ్‌లు ఏవైనా సరే సీజీఐ అదనపు బలమే అవుతోంది. వారం క్రితమే మనమో దుర్వార్త విన్నాము. ఓ కన్నడ చిత్రం యాక్షన్ సన్నివేశ చిత్రీకరణలో హెలికాప్టర్ నుంచి పడి ఇద్దరు స్టంట్‌మెన్‌లు చనిపోయారు. ఈ మరణాలు అంతకు ముందూ ఉన్నాయి. చిత్రీకరణపుడు భద్రతను



ఎవడు

బాహు'బలం'

- బాహుబలి చిత్రంలో 90 శాతం సీజీఐ, విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయి. మొత్తం 3 గంటల నిడివిలో 4500–5000 వీఎఫ్ఎక్స్ షాట్‌లుంటాయి.
- హాలీవుడ్ చిత్రం 'జురాసిక్ వరల్డ్'కు పనిచేసిన వీఎఫ్ఎక్స్ బృందం ఈ చిత్రానికీ పనిచేసింది.
- మొత్తం 17 స్టుడియోలకు చెందిన 800 మందికి పైగా నిపుణులు ఈ చిత్రానికి గ్రాఫిక్స్ అందించారు.
- విజువల్ ఎఫెక్ట్స్‌కే 85 కోట్లు ఖర్చయ్యాయని ఓ లెక్క.
- జలపాతం సన్నివేశాలకు 109 రోజుల సమయం తీసుకున్నారు.
- విజువల్ ఎఫెక్ట్స్ సూపర్‌వైజర్‌గా జాతీయ అవార్డు గ్రహీత వి.శ్రీనివాస మోహన్ పనిచేశారు.
- జలపాత సన్నివేశాలకు మకుట, అవలాంచ్, యుద్ధ సన్నివేశాలకు ఫైర్‌ఫ్లై గ్రాఫిక్స్ అందించాయి.
- దున్నపోతును పూర్తిగా గ్రాఫిక్స్‌లో రూపొందించింది మలేసియాకు చెందిన టౌ ఫిల్మ్స్.
- సృష్టి వీఎఫ్ఎక్స్, ప్రసాద్ ఈఎఫ్ఎక్స్ కూడా కొన్ని కీలక యాక్షన్ సన్నివేశాలకు గ్రాఫిక్స్ అందించింది.



పట్టించుకుంటున్నారో లేదో అనే ప్రశ్నలు వినిపిస్తూనే ఉన్నాయి. హాలీవుడ్ వంటి పరిశ్రమల్లో సేఫ్టీ గైడ్‌లైన్‌లుంటాయి. రోప్‌లు, వైరులు ఇతరత్రా మెకానికజమ్‌లు నాణ్యత, స్టంట్‌మెంట్‌లు ఇతర నటుల భద్రత, ఇన్సూరెన్స్ వంటి విషయాల్లో రాజీ పడకుండా చట్టాలు వచ్చాయి. ప్రొడక్షన్ సంస్థలే ఓ అడుగు ముందుకేసి జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. కానీ ఇక్కడ అంత బడ్జెట్ లేకపోవడం ఓ సమస్య. స్టంట్‌మెన్‌లుగా వచ్చేవారికి సరైన శిక్షణ, సౌకర్యాలు అందుబాటు మరో సమస్య. ఇక్కడే గ్రాఫిక్స్ ఆదుకుంటున్నాయి అలాగే పనిదినాల్ని లాగేసుకుంటున్నాయి. ఈ మిశ్రమ లాభ, నష్టాల్లో ఏది ఎంత వరకు అనే విచక్షణ ఉంటే గ్రాఫిక్స్ అదనపు బలమే అవుతాయి.

ముందు చెప్పినట్టు యాక్షన్‌ను పండించే గొప్ప వాతావరణాన్ని గ్రాఫిక్స్ అందిస్తాయి. కానీ అదే సమయంలో మిగతా యాక్షన్‌ను అంతా మరిచి కేవలం గ్రాఫిక్స్ విస్మయంలో పడేసే పరిస్థితి వస్తుంది. వాటి ముందు కళాకారుల ప్రదర్శన నిమిత్త మాత్రమయ్యే ప్రమాదమూ ఉంటోంది. ఆకర్షణంతా గ్రాఫిక్స్‌దే అయితే అక్కడ పాత్రధారులు ఎవ్వరనేది పట్టింపు ఉండటంలేదు. అందుకే 'రేసు గుర్రం'లో కిల్‌బిల్ పాండే పాత్రలో బ్రహ్మానందం చేసింది క్లాస్ కామెడీనా, పక్కా యాక్షనా అనే అనుమానం కలుగుతుంది. అంతకుముందు యాక్షన్ లోడెడ్ చిత్రాలుగా వచ్చిన పెద్ద హీరోల చిత్రాల్లోని సన్నివేశాలకు ఏ మాత్రం తీసిపోవీ స్టంట్‌లు. గిర్రున తిరుగుతున్న కారులోంచే డోర్ తీసుకుని రావడం, మళ్లీ అలానే లోపల కూర్చోడం, అర చేత్తో చరిచి కారును ధ్వంసం చేయడం, ఒక్క గుద్దుతో ఒకేసారి పదుల మంది రౌడీల్ని మట్టి కరిపించడం వంటి సన్నివేశాలుంటాయి. హీరో యాక్షన్ సీక్వెన్స్‌ను మించిపోయాయని ఒక్కోసారి అనిపిస్తాయి. సంపూర్ణేష్ బాబు వంటి నటుల చిత్రాల్లోనూ యాక్షన్ పార్ట్‌కు కామెడీని జోడిస్తున్నా ఒక్కసారి పాత్రధారి ఎవరనేది మరిస్తే అవి భీకరంగానే అనిపిస్తాయి. సెన్సివిటీ విషయంలో ఇక్కడే గ్రాఫిక్స్ పరిమితి తెలుస్తుంది. 'ఈగ' చిత్రం ద్వారా ఓ చిన్న కీటకాన్ని కూడా తక్కువ అంచనా వేసే ప్రశక్తి లేకుండా చేసేశాయి గ్రాఫిక్స్. విజువల్ వండర్‌గా నిలిచిన 'ఈగ' వాస్తవానికి ఎంత దూరంగా ఉన్నా కూడా గ్రాఫిక్స్ ఆ విషయాన్ని పక్కను నెట్టేశాయి.

అంజి, సాహసం, రుద్రమదేవి, గోపాలగోపాల, బాహుబలి, కంచె, నేనొక్కడినే, ఎవడు, ఈగ, లెజెండ్, అరుంధతి, స్టైల్, రాజన్న వంటి చిత్రాలు ఒక్కోటి ఒక్కో జోనర్ చిత్రాలే అయినా వీటన్నింటికి ఎస్సెట్‌గా నిలిచాయి గ్రాఫిక్స్. ముఖ్యంగా యాక్షన్ పార్ట్ విషయంలో.

హాలీవుడ్ నుంచి

అలెక్సా డిజిటల్, మోషన్ క్యాప్చర్ కెమెరాల వాడకం, 'లార్డ్ ఆఫ్ ది రింగ్స్' వంటి కల్ట్ క్లాసిక్‌లకు పనిచేసిన హాలీవుడ్ నిపుణులతో పనిచేయడం తెలుగు కొట్లాటల్ని హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లిపోతున్నాయి. మ్యాట్రిక్స్, ట్రాన్స్‌పోర్టర్ యాక్షన్‌ను మన నిడివిలోకి ఇక్కడకు తెచ్చేస్తున్నారు. ఇక్కడ చూశాక ఏదో ఇంగ్లీష్ సినిమాలో ఆ తర్వాత మళ్లీ చూసే అవకాశానికి ఎదిగిపోతున్నారు. ముఖ్యంగా బాలీవుడ్ యాక్షన్ చిత్రాల ట్రెండ్‌ను కూడా సెట్ చేసేంత స్థాయికి తెలుగు యాక్షన్‌కు గ్రాఫిక్స్ తోడయ్యాయి. సినిమా తెరపై ఫైట్‌ల సీన్‌లు ఇలా పరిణామం చెందితే. సాంకేతిక నిపుణులు, జట్టుల స్థాయి కూడా పెరుగుతోంది. హాలీవుడ్ చిత్రాలకు పనిచేశామని చెప్పుకునే చాలా సీజీఐ సంస్థలు నిజానికి ఒకప్పుడు చాలా బోర్ కొట్టించే, శ్రమతోడ్చే పనిని చేసేవి. వైర్లను కనిపించకుండా చేయడం, పాయింట్లను ట్రాక్ చేయడం వంటివి ఉండేవి. వీటిలో సృజనకు స్కోప్ చాలా చాలా తక్కువ. ఒక్కోసారి ఆ మాటే వినబడదు. కానీ ఇప్పుడు క్రియేటివ్ వర్క్స్ చేస్తూ తమ ముద్ర వేస్తున్నాయి. చిన్న చిన్న కంపెనీలుగా మొదలైన సంస్థలు అద్భుతాలు చేస్తున్నాయి. వాటిలో కొన్ని మన హైదరాబాద్‌లోనే ఉన్నాయి. నాన్నకు ప్రేమతో, ఎవడుకు ఈఎఫ్ఎక్స్, అంజి, ఢమరుకం, ఛత్రపతి, అరుంధతికి ఫైర్‌ఫ్లై, రాజన్న, పంజా, దూకుడు, అనగనగా ఓ ధీరుడుకి పిక్సెల్ ఎఫ్ఎక్స్, జులాయి, ఊసరవెల్లికి పిక్సెల్లాయిడ్, బాహుబలి, ఈగకి మకుట, కార్తికేయ, గోపాల గోపాలకు సృష్టి, లెజెండ్‌కు అద్వైత, గబ్బర్‌సింగ్‌కు డిజీక్వెస్ట్ వంటి సంస్థలు యాక్షన్ ఎపిసోడ్‌లకు మెరుగులు దిద్దాయి. అవే మెరుపులయ్యాయి. అప్రస్తుతమే అయినా అంతర్జాతీయ చిత్రం 'లైఫ్ ఆఫ్ పై'కి ఆర్అండ్‌హెచ్ (రిథమ్ అండ్ హ్యూస్) ఇక్కడి విభాగం పనిచేసింది. సెమీ కండక్టర్‌ల తయారీ దిగ్గజం ఏఎండీ తెలుగు చిత్ర సీమకు గ్రాఫిక్స్ అందించేందుకు ఆసక్తి చూపుతోంది.

తెలుగు చిత్ర సీమలో గ్రాఫిక్స్ ఫైట్‌ల స్థాయి, నిడివి, నాణ్యత ఇంకా పెరగనుంది. గ్రీన్ రూమ్‌లోనో, బ్లూ రూమ్‌లోనో షూటింగ్ ఎక్కువ జరగనుంది. ఈ సాంకేతిక ముందడుగు కళా రంగంలోని మిగతా కళల్ని నిర్లక్ష్యం చేయకుండా ఉంటే చాలు. అదనపు బలమైనంత వరకు గ్రాఫిక్స్ ఫైట్‌లు దుమ్ము రేపుతాయి.



స్టార్‌వార్స్ మతస్తుడు..!



స్టార్‌వార్స్ చిత్రంలో లైట్ శాబర్‌లాంటి లైటస్టిక్‌ను చేతపట్టి జెడి ఆహార్యంతో ఓ వ్యక్తి జీవించేస్తున్నాడు. స్టార్‌వార్స్‌లోని ఆ ఊహాజనిత పాత్ర చాలా ప్రాచుర్యం పొందింది. తర్వాత అదో లౌకిక మతంగా ఏర్పడింది. అలా జెడిఇజాన్ని ఆరేళ్లుగా ఫాలో అవుతున్న యుకెకి చెందిన 46 ఏళ్ల కెవిన్‌కొట్టమ్ ఇప్పుడు గ్రే జెడి ఫుల్‌టైమ్ ఫాలోవర్‌గా మారాడు. వివిధ మతాల్లోని నియమాలు, ఆదేశాలు కెవిన్‌కి విసుగు తెప్పించాయట. ఇక ఆన్‌లైన్‌లో వివిధ మతాలపై ఒక పెద్ద పరిశోధన చేసిన కెవిన్‌కి ఎలాంటి ఆజ్ఞలు, ఆంక్షలు, మత గ్రంథాలతో పనిలేకుండా కేవలం విజ్ఞానం, జ్ఞానం, కరుణతో కూడిన జెడిఇజమ్ తెగనచ్చేసిందట. రెండేళ్లుగా పూర్తి జెడి వస్త్రధారణతో తిరిగేస్తూ జెడిఇజాన్ని బోధించేస్తున్నాడు. కెవిన్ నిర్ణయానికి కుటుంబసభ్యులు మిత్రుల నుండి ఆమోదం లభించినా ఆరేళ్లుగా తన గాళ్ ఫ్రెండ్‌గా ఉన్న అమ్మాయి మాత్రం ఈ వింత వేషధారణకు తనని విడిచిపెట్టింది. తన జీవితం నుండి ఎవరు దూరమైనా జెడిఇజాన్ని మాత్రం విడవనంటున్నాడు కెవిన్. నగర వీధుల్లో జనం నుండి విమర్శలు కూడా ఎదుర్కొంటున్నాడు. ఎవరేం చెప్పినా వినకుండా తన మతం తనదేనంటున్నాడు. ఇంకా నయ్యం జెడి గుడిని కట్టేయడం లేదు.

వింత లోకం

జుత్తు వారసత్వం

మీరు బాల నెరుపు వినుంటారు. చిన్న వయస్సులోనే తెల్ల జుట్టు వచ్చేస్తే ఇలా పిలుస్తుంటాం. మరి తరాల నెరుపేంటా అనుకుంటున్నారా..? ఇది బాల నెరుపేలెండి కానీ నాలుగు తరాల నుంచి అది కొనసాగుతోంది.. ఓ అమెరికన్ కుటుంబంలో. అది కూడా ఒకే రకంగా మధ్య, ముందు వెంట్రుకలకు అదేదో పెయింట్ వేసినట్టుగా. అదేనండి ఈ మధ్య కుర్రకారు రకరకాల పోకడలతో జుట్టుకు రంగేయించుకుంటున్నారే అలా. ఉత్తర కరొలినాలోని రిడ్జిల్యాండ్‌కు చెందిన ఈ కుటుంబంలో మరో కొత్త సభ్యురాలు చేరింది. పద్దెనిమిది నెలల మిల్లీ అన్నా వర్దీనికి పుట్టుకతో నుదురుపై ఒక ప్యాచ్‌లా తెల్లజుత్తు వారసత్వం వచ్చేసింది. మిల్లీ అన్నా తల్లి బ్రియన్నా వర్దీ(23)తోపాటు తన అమ్మమ్మ జెన్నీఫర్ (41) కూడా ఇదే తరహాలో తెల్లజుత్తు కలిగుంటారు. ఈ వారసత్వ లక్షణాలకి మూలం జెన్నీఫర్ అమ్మ జొఅన్నే(59). ఆమె నుంచి ముని మనవరాలికి అది చేరింది. జెన్నీఫర్‌కి, బ్రియన్నా చెల్లెలికి, పుట్టుకతో కాకుండా కొంత ఆలస్యంగా బైటపడిందీ లక్షణం. సామాజిక మాధ్యమాల్లో ఈ చిట్టి అన్నా చిత్రాలు చూసి అందరూ ఎక్స్-మెన్ కామిక్ హీరోయిన్ 'రోగ్' పాత్రని గుర్తుతెచ్చుకుంటున్నారు. నుదురు పైచర్మంలో పిగ్మెంట్ లోపించడం ఈ అరుదైన లక్షణానికి కారణంగా చెప్పుకొస్తున్నారు వైద్యులు.

మనిషి ముఖాలు పోలిన రాళ్లు



ప్రపంచంలో మనిషిని పోలిన మనుషులుంటారని వినే ఉంటారు. అయితే మనిషి ముఖాన్ని పోలిన రాళ్లుంటాయని ఎప్పుడైనా విన్నారా.... వాటి గురించి తెలుసుకోవాలంటే మీరు చిన్‌సెక్కికన్ (ది క్యూరియస్ రాక్ మ్యూజియమ్)ను సందర్శించాల్సిందే. టోక్యోలోని సైతామా నగరంలో ఉన్న ఈ మ్యూజియంలో దాదాపు వెయ్యికిపైగా మానవ ముఖాలని పోలిన రాళ్లని చూడొచ్చు. ఎంతో మంది పర్యాటకులని విస్తుగొలుపుతున్న ఈ రాళ్లను సేకరించింది సహోజో హయామా. మానవ ముఖాలను పోలిన ఈ అరుదైన రాళ్లు సహజంగా ఏర్పడ్డవే. వీటిని సేకరించడానికి హయామా 50 ఏళ్లు కష్టపడాల్సొచ్చింది. రాక్ అండ్ రోల్ డ్యాన్స్ లెజెండ్ ఎల్విస్ ప్రెస్లీ, సోవియట్ నాయకుడు మిఖైల్ గోర్బాచెవ్, డ్వానె జాన్సన్ (ది రాక్) ముఖాలని పోలిన అరుదైన రాళ్లను ఇక్కడ చూడొచ్చు. సూపర్ మ్యారియో వీడియో గేమ్ పాత్రలు పోలిన రాతి ముఖాలు చిన్నారులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. కొన్నిటికి స్వయంగా హయామా పేరు పెడితే మరి కొన్నిటికి టూరిస్టులే పేర్లని అందించారు. 2010లో హయామా మరణంతో ప్రస్తుతం ఆయన కూతురు యషికో హయామా ఈ ప్రదర్శన శాలని నిర్వహిస్తున్నారు. కగెమోరి స్టేషన్‌కు అతి సమీపంలో ఉంటుందీ ప్రదర్శన శాల.

ఏ సమస్యకైనా పరిష్కారాన్ని మంచి లక్ష్యం, నిష్పాక్షికమైన కోణంతో ఆలోచించాల్సి ఉంటుంది. నేటి సమాజంలో అత్యధిక మంది సమస్యను రెండు వైపులా పరిగణలోకి తీసుకోకుండానే ఒక నిర్ణయానికి వచ్చేస్తుంటారు. చిన్న తనం నుండి ఏకపక్ష ధోరణులతో సాగిన రచనలని మనం చదువుతూ పెరగడమే ఏకపక్ష నిర్ణయాలకి కారణమవుతున్నాయి. తరతరాలుగా కొనసాగుతున్న ఈ ధోరణుల్లో మార్పు తెచ్చేందుకు ది హిస్టరీ ప్రాజెక్ట్ ద్వారా కృషిచేస్తున్నారు క్వాసిమ్, అయాజ్, జోయ సిద్దికి.

చరిత్ర లోతుల్లోకి

వినూత్నం

విద్యార్థి దశలో ఎవరినైనా ఇష్టం లేని సబ్జెక్ట్ ఏదని అడిగితే అందరినోటా వినిపించే పదం హిస్టరీ. ప్రతి జాతి చరిత్రకి సంబంధించిన వివరాలు ఆ దేశానికే గుర్తింపుగానిలుస్తాయి. మన ప్రస్తుత స్థానం గతంలో మనం తెలుసుకున్న విషయాలపై ఆధారపడి ఉంటుంది. గత చరిత్ర ప్రాధాన్యతని, వర్తమాన సంఘటనలతో పాటు భవిష్యత్తులో మనం చేయబోయే చర్యలకి మార్గదర్శకాన్నిచ్చే ఈ చరిత్ర పాఠాలని ఏకపక్ష రచనల ద్వారా తెలుసుకోవడం వల్ల ఒక్కో దేశంలో ఒక్కోలా ప్రచారమవుతూ విద్యార్థుల్లో పొరుగు దేశాలపై ప్రతి కూల భావనని నింపుతున్నాయి. సొంత పరిశీలన, అధ్యయనం, చర్చల ద్వారా ఇలాంటి ధోరణుల నుండి విద్యార్థులని బైటికి తెచ్చేందుకు ది దిహిస్టరీ ప్రాజెక్ట్ని రూపుదిద్దారు క్వాసిమ్, అయాజ్.

పాకిస్థాన్కి చెందిన అయాజ్, క్వాసిమ్ 2001లో 'సీడ్ ఆఫ్ పీస్' శిబిరంలో జరిగిన ఒక డైలాగ్ సెషన్కి హాజరయ్యారు. అక్కడ భారత్-పాక్ పూర్వ చరిత్రకు సంబంధించిన కొన్ని విషయాలని భారతీయ సమకాలికుల మధ్య ప్రస్థావించారిద్దరూ. ఇరుదేశాలు కలిసున్నప్పటి చరిత్రపై ఇరు దేశస్థుల సంభాషణలు కొనసాగాయి. అయితే ఆయాజ్, క్వాసిమ్లు ప్రస్తావించిన చరిత్ర విషయాలని భారతీయ విద్యార్థులు పూర్తి భిన్న కథనంతో చెప్పడం వీరిని ఆశ్చర్యపరిచింది. 1947లో జరిగిన ఇండో-పాక్ విభజన ఘట్టాన్ని పాక్ చెరిత్ర పుస్తకాలని పరిశీలిస్తే కాశ్మీర్ని పాలిస్తున్న హరిసింగ్ రెండు లక్షల మంది ముస్లిములని రాచరిక రాష్ట్రం నుండి క్రూరంగా తరిమేశాడనే ప్రస్తావన ఉంది. భారత్ చెరిత్ర పుస్తకాల్ని తిరగేస్తే కాశ్మీర్పై పాకిస్తాన్ సాయుధ చొరబాటు చేసినపుడు హరిసింగ్ భారత్కి మద్దతుగా నిలిచేందుకు ఒప్పుకోవడంతో భారత సైన్యం కాశ్మీర్ను కాపాడేందుకు ముందుకొచ్చిందనే భిన్నమైన కథనాలుంటాయి. పాఠ్యపుస్తకాల్లో చరిత్రకి సంబంధించి ఏకపక్షంగా సాగిన వర్ణనలే ఇతరులపై దురభిప్రాయ భావనకి, భిన్నాభిప్రాయాలకి ప్రధాన కారణమనిపించింది వారికి.



ఒక సంఘటన గురించి విద్యార్థులు వేరొకరి రచనల ద్వారా కాకుండా సొంత అవగాహనతో ఆలోచింపచేసేందుకు ఫస్ట్ హిస్టరీ టెక్స్ బుక్ ప్రాజెక్ట్ని ప్రారంభించి భారత్-పాక్కి సంబంధించిన చరిత్ర సంఘటనలన్నిటినీ పొందుపరుస్తున్నారు. పరిశీలనాత్మక ధోరణిని పెంచేందుకు ఇరు దేశాల్లో నిర్వహించే సదస్సుల్లో ఇరుదేశాలకి చెందిన విద్యార్థులు తమ వాదనలని వినిపిస్తారు. 12-14 ఏళ్ల చిన్నారులు తెలిపే ప్రతి విషయాన్నీ ది ఫస్ట్ హిస్టరీ టెక్స్ట్బుక్లో పక్కపక్క పేజీల్లో పొందుపరుస్తారు. భిన్నాభిప్రాయాలున్న విషయాలపై తుది తీర్పు, అభిప్రాయాలు అన్నీ విద్యార్థుల పరిశీలకే పరిమితమవుతాయి. తొలిసారి భారత్లోని ముంబయి నగరంలోని నాలుగు పాఠశాలల్లో ఈ పుస్తకాన్ని వుడుదల చేసినప్పుడు ఇండియా-పాక్ చరిత్రని చదవని కొందరు విద్యార్థులకి చెరిత్ర భిన్నాభిప్రాయలని అర్థంచేసుకోవడం తద్వారా ఇరుదేశాలపై బేధాభిప్రాలని దూరంచేయడం తెలికైంది. ఇదే పుస్తకాన్ని పాకిస్తాన్లోని లాహోర్ ప్రాంతీయ పాఠశాల విద్యార్థులకు అందించినపుడు ఇదే తరహా స్పందన లభించడాన్ని ది హిస్టరీ ప్రాజెక్ట్ బృదం మంచి పరిణామంగా భావిస్తోంది.

దేశంలో జరిగే నిత్య సంఘర్షణని ప్రతిబింబించే కార్యావరణతో పాటు వివరణాత్మక అధ్యయనం ఎంతో మంది విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పు తీసుకొచ్చింది. ఒక విషయాం సరైనదాకాదా అనినిర్ణయించేది పరిశీలన మాత్రమే. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రతి అంశాన్నీ పరిశోధనాత్మకతతో తెలుసుకోవడంతోపాటు వారిలో ప్రశ్నించే విధానాన్ని పెంపొందించేందుకు కృషిచేస్తోంది ది హిస్టరా ప్రాజెక్ట్.

- శర్వాణి

అరేబియన్ ప్రపంచం



ఒక్కో దేశం ఒక్కో ప్రత్యేకతతో యాత్రికులని ఆకట్టుకుంటే అబుదాభి అణువణువూ ఓ కొత్త ప్రపంచాన్ని తలపిస్తూ కోట్లాది మంది యాత్రికుల్ని తన అందంలో కట్టిపడేస్తోంది. ఆకాశహర్మ్యాలు, వొరిగిన టవర్లు బేజల్ పాపిత్ కొండలు, వేల అడుగుల ఎత్తైన కొండలపై అరవై వంపులు తీరిన రహదారులు, రాజ మందిరాలు, సూర్యాస్తమయాలు, యునెస్కో ప్రపంచ హెరిటేజ్ గుర్తింపు కలిగిన ప్రదేశాలు, ఎడారి ప్రాంతాల్లో రెండు కిలోమీటర్లమేర ఎగసి పడే జలధారలు ఇలా ఒకటేమిటి అణువణువునా అన్నీ విశేషాలే. అబ్బుర పరిచే ఈ దృశ్యమాలికల్ని వీక్షించాలంటే అబుదాభిలోకి అడుగేయాల్సిందే....

– అడిగోపుల వెంకటరత్నమ్

అబుదాబి ఒమన్ దేశాలకు సరిహద్దుగా అలైన్ పట్టణానికి దగ్గరగా జబెల్ పాపిత్‌లున్నాయి. జబెల్‌పాపీత్ అంటే ఖాళీకొండ అని అర్థం. ఇవి 26 కిలో మీటర్ల పొడవు నాలుగు కిలో మీటర్లు వెడల్పు నాలుగు వేల అడుగుల ఎత్తున ఉన్నాయి. ఈ ఖాళీ కొండలు అబుదాభి దేశానికి చెందినవి. వీటిల్లో దాదాపు 500 అడుగుల లోతు గుహలున్నాయి. కొండలు సున్నపు రాయి రంగులో ఉండి రాళ్లు పెలుసుగా పలకలు పలకలుగా ఉంటాయి.

దీన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆకర్షణీయ యాత్రా స్థలంగా మార్చింది. కొండపైకి 12 కిలోమీటర్ల 3 లైన్ల రహదారి నిర్మించబడింది. ప్రయాణించడానికి అరగంట పడుతుంది. మధ్యలో వీక్షించడానికి అక్కడక్కడా దృశ్య కేంద్రాలు నిర్మించారు. దారిలో ఖరీదైన హోటళ్ళు ఉన్నాయి. రహదారికి 60 వంపులున్నాయి. రెండు పక్కల పటిష్టమైన సిమెంటు గోడ ఉంది. ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో నిర్మించబడిన ఈ మూడు లైన్ల రహదారి 1980లో జర్మనీ కంపెనీ పూర్తి చేసింది.

కొండ శిఖరాన ఒక పక్క అబుదాభి రాజుగారి రాజమందిరం ఉంది. పక్కనే విశాలమైన స్థలంలో వందల కార్ల పార్కింగ్ ఏర్పాటు చేశారు. సూర్యాస్తమయం చూడ్డానికి వేలాదిమంది యాత్రికులు గుమిగూడుతారు. కోలాహలంగా ఉంటుంది. సూర్యుడు యాత్రికులకు వీడ్కోలు ఇచ్చి వెళ్లటం మరపురాని దృశ్యం. కొండ ఉత్తర దిశ పాదాల వద్ద 2700 బిసి నాటి 500 సమాధుల నిర్మాణానికి అడ్డుగా ఉండటం వల్ల తవ్వటం జరిగింది. అక్కడ అస్తిపంజరాలు ఇత్తడి ముత్యాలు పింగాణి తదితర అలంకరణలు దొరికాయి. ఇది యునెస్కో ప్రపంచ హెరిటేజ్ స్థలంగా గుర్తించింది.

జీవకాలువలు

కొండకు ముందుగా ఉన్న దాదాపు 400 ఎకరాల ఎడారిని పచ్చని గరికగా మార్చారు. దీని పేరు గ్రీన్‌ముబాజరా పార్కు. భూగర్భజలం రెండు కిలోమీటర్లు దూరంలోంచి భూమిపైకి ఎగిసిపడుతున్న నీటి బుగ్గల్ని గమనించి బోర్లు దించి


అడ్‌నెక్ సెంటర్



జబెల్‌హఫీత్

అబుధాబిలో మరో ముఖ్యమైన అల్‌బర్ టవర్స్ 29 అంతస్తులు 470 అడుగుల ఎత్తు ఇస్లామిక్ ఆర్కిటెక్చర్‌తో 2012లో నిర్మించబడిన ఈ భవనాన్ని పైనాపిల్ టవర్స్ అని కూడా అంటారు. ఇందులో బ్యాంకులు గవర్నమెంటు ఆఫీసులు ఉన్నాయి. భవనం చుట్టూ కింద నుంచి పైదాకా అద్దాలతో నిర్మితమైన గొడుగుల్లాంటివి బిగించబడ్డాయి. వీటి వల్ల ఈ భవనం పైనాఫిల్ పండులాగా కనిపిస్తుంది. పొద్దుపొడువు పువ్వులాగా సూర్యకాంతి ఏ వైపున పడుతుందో అక్కడ ఈ భవనాన్ని స్వచ్ఛందంగా మూసేస్తాయి. ఇది ఉష్ణప్రాంతం కాబట్టి ఎక్కువ వేడి లోపలకు తగలకుండా పనిచేస్తాయి. సూర్యకాంతి పడనిచోట విచ్చుకుని ఉంటాయి. కాంతికి అడ్డులేకుండా ఇలా రోజంతా సూర్యుడితో యుద్ధం చేసుంటాయి. సూర్యుడు ఓడిపోతుంటాడు. వీటిని అవగాహన చేసుకుని చూసిన చూపులు సాంకేతిక నైపుణ్యానికి విస్మయం చెందుతాయి.

నీటిని తోడుతున్నారు. కాలువలు సిమెంటు ఫ్లోరింగుతో నిర్మించి నీటికాలువలు ద్వారా పారిస్తున్నారు. కాలువలకు ఆనకట్టలు కట్టి అన్ని ప్రాంతాలకు నీరు మళ్లిస్తున్నారు. పారేనీరు చూడని ఈ ఎడారి ప్రాంతంలో ఈ జీవ కాలువల్ని చూసి జీవనదులనుకుంటాం. రెండు కిలోమీటర్ల దూరంలోంచి వస్తున్న నీటిని పవిత్రంగా భావించి యాత్రికులు నెత్తిపై చల్లుకోవటం గమనిస్తాం.నీరు పైకి వచ్చేసరికి వేడిగి ఉంటుంది. ఒక కిలో మీటరు భూ గర్భం నుంచి నీరు పైకొస్తే 25 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉంటుంది. అలా రెండు కిలో మీటర్ల దూరం పైకొచ్చేసరికి వేడి 40 డిగ్రీల సెంటీగ్రేడ్ నుంచి 45 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉంటుంది. కాలువల్లో పారేసరికి వేడి చల్లబడుతుంది.

ఈ గ్రీన్ ముబాజరా పార్క్ 2004లో ప్రారంభించబడింది. ఎటుచూసినా పచ్చని కార్పెట్లు పరిచినట్లు ఉంటుంది. బల్లలు కుటీరాలతో పాటు మరుగుదొడ్లు ఉన్నాయి. ఇక ఖర్జూర చెట్లు క్రటోన్ మొక్కలు సరేసరి. శుక్ర శని సెలవు దినాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వస్తువులన్నీ తెచ్చుకొని వంటలు అక్కడే చేసుకుంటారు. పండుగ దినాల్లో దాదాపు 4000 మంది వచ్చి సంతోషంగా రోజంతా గడుపుతారు.

సింగపూర్ ఆస్ట్రేలియా దేశాల్లాగా అబుదాబి దేశంలో ఆకాశాన్ని అంటే భవనాలు ఉన్నాయి.

అడ్‌నెక్ సెంటర్ అనగా అబుదాబి నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ ఇటలీలోని పీసాగోపురం లాగ వొరిగి ఉంటుంది. 100 అడుగుల లోతు పునాదితో 490 సోల్ ఫౌండేషన్‌తో నిర్మించబడిన ఈ భవనం ఎత్తు 520 అడుగులు. ఇందులో చుట్టూను 5 స్టార్ హోటళ్లు అనేక ఆఫీసులున్నాయి. 2007లో ప్రారంభించబడి 2011లో పూర్తైంది. దీన్ని మానవ నిర్మిత వొరిగిన టవర్‌గా గిన్నీస్ రికార్డు నిర్వాహకులు గుర్తించారు. ఒక సూత్రం ఉంది గరిమనాబి నుంచి గీచిన లంబరేఖ ఆధార పీఠంలో పడుతున్నంతవరకు కట్టడం పడిపోదని. దీన్ని ప్రేక్షకులు అమితాశ్చర్యంతో వీక్షిస్తూ చాలాసేపు చూపును తిప్పుకోవడానికి ఇష్టపడరు.





గ్రీన్ ముబాజరా పార్క్

సన్ బీచ్

అరేబియా సముద్రం ఒక పాయ అబుధాబి పడమర అంచును తాకుతూ ఉంది. అక్కడ బీచ్‌ను అత్యంత అందంగా తీర్చి దిద్దారు. రాత్రి పూట వెలుగుజిలుగులు వెదజల్లుతుంది. అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఈ బీచ్‌పేరు కార్నీష్‌బీచ్. కార్నీష్ అనే పదం ఫ్రెంచి భాష నుంచి వచ్చింది. విదేశీయాత్రికులు ఎక్కువగా ఇక్కడకు వస్తుంటారు. సన్‌బాత్ ఇక్కడ ప్రత్యేకత. సముద్రపు పాయకాబట్టి అలలుండవు. పెద్ద సరోవరంలా ఉంటుంది. రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా ఉన్నాయి. మంచెలపై గజ ఈతగాళ్లు పర్యవేక్షిస్తుంటారు. బోటు వాహ్యాళి ఉంది. యాత్రికులు గంటల తరబడి సూర్యాస్తమయం కోసం ఎదురు చూసి సూర్యుడు భూమిలోకి దిగిపోయే దృశ్యాన్ని చూసి ఆ మధురానుభూతిని మనస్సుల్లో ముద్రించుకొని వెళుతుంటారు. కోట్ల మైళ్ల దూరాన ఉన్న సూర్యుడు దిగివచ్చి వందల అడుగుల దూరంలో ఉన్నట్లు, పరుగడితే పట్టుబడున్నట్లు బీచ్‌లో అస్తమయాన్ని చూస్తున్నప్పుడు అనిపిస్తుంది.

కాందిశీకులు

వాడిగోళ్లకు చిక్కుకొన్న మాంసపు ముద్దలా
డేగ రెక్క నీడలో...
రాత్రి నుండి రాత్రుల్లోకి
నిశి నుండి అనంత విశ్వంలోకి
గుహల నుండి పచ్చికబయళ్లలోకి
నదీతీరాల నుండి సాగరతీరాలకు
సాగర గర్భాన్నుండి సుడిగుండాల్లోకి
వలయాలు వలయాలుగా
సుళ్ళు తిరుగుతూ తిరుగుతూ
పెట్టా బేడా సర్దుకొని కాందిశీకుల్లా....!!
తెగిపడిన జీవితాలను అతికించుకొంటూ
జతలు జతలుగా
పక్షులు బార్లు బార్లుగా సాగినట్టు
కొన్ని వ్యధలూ...
ఇంకొన్ని కడుపు కోతలు
మరికొన్ని కడుపు తీపిలు...
కాసిన్ని కాసుల వేటలు
కనురెప్పల క్రిందనే ఇంకిపోయే
కన్నీటిని మింగుతూ కాందిశీకుల్లా...!!
ఒంటరి బాటసారిలా
పడమటి కొండల్లోకి దీనంగా
వలస పోయే సూర్యునిలా ...
ఎప్పుడూ ఏకాకిగానే
మనల్ని మనం అర్థం చేసుకొనే...
దివ్యజ్ఞానాలు దారిపొడవునా
గమ్యం ఎప్పుడూ కనుచూపు మేరలోనే...
అవును...
లక్ష రెక్కలున్న పక్షులవలస
వలస తర్వాత వలస
సేద తీరుతూ మర్మాలు తెలుసుకొంటూ
అప్పుడప్పుడు
మనమూ ఆగిపోతాం...
ప్రాణవాయువు చచ్చిపోతుంది!!!

-సి.వి సురేష్
cv suresh143@gmail.com

కవిత్వమ్

దళిత స్వరం

ఏముంటాయి
కారణాలేముంటాయి
కొన్ని అసహనాలు కొన్ని
అహంకారాలు
కొన్ని కన్నీళ్లు కొన్ని చిరిగిన
క్షణాలు
అలా విలవిలలాడుతుంటాయి.

రంగులోంచి కులం
మొలకెత్తినట్టు
ఒకే చెట్టుకే
కొన్ని కాసే రెక్కలే
నరకబడుతున్నాయి.
దళితుడైతేనేం
సర్వం మనిషిదేగా
మరి కొన్ని కళ్లు వీక్షిస్తుంటే
కొన్ని మానభంగాలు
కొన్ని మారణహోమాలు
కొన్ని తెగ్గోయటాలు
అనాగరికంగా తొంగిచూస్తూనే
వున్నాయి.
ఒక రంగుని ఇంకో రంగు
శిక్షిస్తున్నట్టు ఒక్కో
చరిత్ర పుట బరువవుతోంది.
శీలం ఎవరిదైనా ఒకటేగా
శోకం ఎవరిదైనా బాధేగా
క్షోభ పడ్డ క్షణాలు
దళిత స్వరాలై
దేశ నలుదిక్కులా
పొగలుకక్కుతున్నాయి.

-గవిడి శ్రీనివాస్
08722784768



- ఇడియట్ బాక్స్‌గానే పిలిచినా మానవ జీవనంలో పెద్ద మార్పు తెచ్చింది టెలివిజన్. ఎన్నో రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. టీవీ పరిచయంతోనే కొత్త రంగాలు పుట్టుకొచ్చాయి. టీవీ ప్రభావాన్ని గుర్తించే ఐక్యరాజ్య సమితి 1996లో నవంబర్ 21వ తేదీని వరల్డ్ టెలివిజన్ డేగా ప్రకటించింది.
- ప్రపంచ గతిని మార్చేసిన ఆవిష్కరణల్లో 20వ శతాబ్దంలో టెలివిజన్ ఒకటి.
- టెలివిజన్ ద్వారా విద్య, ఎంటర్‌టైన్‌మెంట్, క్రీడలు, వ్యాపార, వాణిజ్య, రాజకీయ అంశాలు మొదలైన విషయాల్ని ప్రజా బాహుళ్యంలోకి చేర్చిందీ బుల్లిపెట్టె.

పెట్టె కొంచెం,, కూత ఘనం

తెలుసా

- ప్రపంచవ్యాప్తంగా 90 శాతం గృహాలలో టెలివిజన్‌లు ఉన్నాయి.
- ఒక్క యూరోపియన్ యూనియన్‌లోనే 12 లక్షల మంది కేవలం మీడియా రంగంలోనే ఉపాధి పొందుతున్నారు.
- ప్రజల్లో టీవీపై అవగాహన కల్పించడానికి వరల్డ్ టెలివిజన్ డే, టెలివిజన్ ఫిలాసఫీ డే, టీవీ డే అని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
- వంటింటి చిట్కాల నుంచి ఎయిడ్స్/హెచ్ఐవి, హోలోకాస్ట్, అణు ప్రమాదాలు, హ్యూమన్ ట్రాఫికింగ్, డ్రగ్ రింగ్స్, డయాబెటిక్ వంటి విషయాల్ని సామాన్యుని వద్దకు చేరుస్తున్నాయి.

- జర్మన్ శాస్త్రవేత్త పాల్‌నిప్‌కౌ 1884లో ఎలక్ట్రిక్ టెలిస్కోప్ అనే పేరుతో బ్లాక్ అండ్ వైట్ టెలివిజన్‌లో కార్యక్రమాలు ప్రసారం చేసి విజయం సాధించాడు.
- టెలివిజన్ అనే పదాన్ని మొట్టమొదటగా 1900లో రష్యన్ శాస్త్రవేత్త కాన్‌స్టాంటిన్ పర్స్కీ (జూవతీంఎఎఐ) పిలిచాడు.

- మొదటి అమెరికన్ టెలివిజన్ స్టేషన్ 1928లో, బిబిసి ప్రసారాలు 1930లో ప్రారంభమయ్యాయి.
- రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత టెలివిజన్‌కు ప్రాచుర్యం లభించింది.



- ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన టెలివిజన్ 105 అంగుళాల టీవీ

- 2012 నాటికి ఇండియాలో 823 ఛానెళ్లు ఉన్నాయి. అందులో 184 పేఛానళ్లు ఉన్నాయి.
- భారత్‌లో 1980 తర్వాత ఎక్కువమంది సొంత టీవీలు కొనటం ప్రారంభమైంది.
- టీవీలో ప్రసారమయ్యే వార్తా కథనాలు, కార్యక్రమాల్లో నేరాలకు సంబంధించినవి కూడా ఉండటంతో అవి పిల్లల మీద దుష్ప్రభావాన్ని చూపిస్తున్నాయి. తల్లిదండ్రులే టీవీ కార్యక్రమాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.



- అమెరికా కుటుంబాలు రోజుకు సుమారు 8 గంటలు టెలివిజన్‌ను వీక్షిస్తారు. వారి విద్యుత్ ఖర్చులో 4 శాతం సగటున టెలివిజన్ కోసం ఖర్చు చేస్తారు.
- మొదటిసారిగా 1970వ సంవత్సరంలో 'సోనీ' కంపెనీ విసిఆర్‌ను తయారుచేసింది. దీని ద్వారా సులభంగా టెలివిజన్ షోలను రికార్డు చెయ్యగలిగారు.

- టెలివిజన్ అనే పదాన్ని మొట్టమొదటగా 1900లో రష్యన్ శాస్త్రవేత్త కాన్‌స్టాంటిన్ పర్స్కీ (perskyi) పిలిచాడు.
- మొదటగా 1962లో టీవీ శాటిలైట్‌లు విడుదలయ్యాయి. 1969 నాటికే 60 కోట్ల మంది ప్రజలు శాటిలైట్ టీవీని వీక్షించారు.

- జర్మన్ శాస్త్రవేత్త పాల్‌నిప్‌కౌ 1884లో ఎలక్ట్రిక్ టెలిస్కోప్ అనే పేరుతో బ్లాక్ అండ్ వైట్ టెలివిజన్‌లో కార్యక్రమాలు ప్రసారం చేసి విజయం సాధించాడు.



- సగటు 65 సంవత్సరాల వ్యక్తి తన జీవితంలో 20 లక్షలకు పైగా టెలివిజన్‌లో వాణిజ్య ప్రకటనలు చూస్తాడని ఓ అధ్యయనం.

- తొలి టెలివిజన్ ప్రకటనను 1941 జులై1న న్యూయార్క్‌లో బులోవా వాచ్ గురించి 20 సెకన్లు ప్రసారం చేశారు.
- భారత్‌లో టెలివిజన్ పరిశ్రమ చాలా పెద్దది. ఇక్కడ అనేక భాషల్లో వేలాది కార్యక్రమాలు ప్రసారం అవుతున్నాయి.
- బుల్లితెర వల్ల అనేక మంది సెలబ్రెటీలు తయారయ్యారు.

చితికిన బతుకులు

క థ



- శేష చంద్ర

9440581463

1984 సంవత్సరం....జులై నెలలో ఒక రోజు....

ఇంకా తెల్లవారలేదు! పౌర్ణమి నాటి చంద్రుడు తెల్లని వెన్నెలని కురిపిస్తూ, తన తెల్లదనాన్ని చూసి గర్వపడుతున్నట్లు నిండుగా వెలిగిపోతున్నాడు. ఊరు మొత్తం నిద్ర పోతోంది. కాని నిద్ర పట్టని రామశాస్త్రి నులక మంచం మీద అటూ ఇటూ పొర్లుతున్నాడు. నుసి పట్టి తెగిపోగా మిగిలిన నులక మీద వేసిన బొంతతో సహా రామశాస్త్రి ఇంచుమించు నేలకు తాకుతున్నాడు. రేపటి గురించి ఆలోచిస్తున్నాడు. 'అతను వస్తాడా!' అతను వస్తాడని నీరు గట్టు ఖాజామియ్యా పొద్దున చెప్పాడు. అలా చెప్తూనే....'ఆళ్ల మాటలేడ నమ్మిక సామి గెవర్నెమెంటోడి బుద్ధి యాడ సరిగుంటింది' అని నిరాశ మాట జత గలిపాడు. నిజమే కొత్తగా వచ్చిన విలేజ్ అసిస్టెంట్ పేరుకే అసిస్టెంట్‌గాని ఎంత గౌరవముంది ఆ ఉద్యోగానికి. ఉండదూ రామశాస్త్రి గ్రామానికి కరణంగా ఉన్నప్పుడే ఎంత మర్యాదిచ్చేవాళ్ళు, అలాంటిది ఇప్పుడతను పది గ్రామాలకు కరణం మునసబు రెండూనూ....అనుకొంటూ. "సర్లేరా వాళ్లకెన్ని పనులో. ఒకవేళ వస్తాడేమో వస్తే టిఫిన్ మనింట్లోనే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఏమంటావ్" అన్నాడు రామశాస్త్రి.

'అవుమల్లా అట్నే సేద్దాం" దానికి వంత పాడాడు ఖాజామియ్యా.

"మరి ముందుగా డబ్బులు అడిగి తీసుకోకపోయావా సర్పంచ్ నడిగి"

"ఆయన ముందుగా యాడ ఇస్తడు. వచ్చినాక రాపో అంటావుండాడిప్పుడు. ఆయప్ప రాంగానే సర్పంచ్‌నడిగి సణంలో అన్ని సిద్ధం చేయను"

"పూరీ వడల్లాంటివి అంటాడేమో అవి మీ అమ్మయ్యకు చేసే ఓపిక లేదు. కాదు కూడదు అంటే చేస్తుందనుకో... దానికన్నా ఓ పిరికెడు ముంత మామిడి పప్పు వేసి ఉప్మాచేసి నెయ్యి, పప్పులు పొడి లేదా మాగిన ఊరగాయ వేసుకొంటే మహా బేషుగ్గా ఉండదు. ఏమంటావ్..?" నోట్లో ఊరుతున్న నీళ్లను దిగమింగుతూ అన్నాడు.

"మీరెట్టాగంటే అట్టాగే..! ఆయప్ప రానీండి" జరిగిన సంభాషణలను నెమరువేసుకుంటూ, లేవలేక లేచి ఓ చెంబుడు నీళ్లతో కడుపు నింపుకొని తెల్లవారుతుందనగా నిద్రలోకి జారుకున్నాడు రామశాస్త్రి.

• • •

చెదలు పట్టి శిథిలావస్థలోనున్న ఆ బోద కొట్టం ఒకప్పుడు ఓ వెలుగు వెలిగింది! సుమారు ఇరవై అంకణాల లోగిలిలో చుట్టూ పెద్దరాళ్లతో కట్టిన ప్రహరీగోడ తెల్లటి సున్నంతో మరక అనేది కనపడక మెరిసి పోతుండేది. లోపల రకరకాల పూలచెట్లు, కాయగూరల చెట్లు విరగబడి గాసేవి. పేరుకు బోదకొట్టమే కాని పీచు లేకుండా పుల్లల్లోనే బోద కప్పు వేయడంతో చాలా అందంగా కనపడేది. ఇక ఇంట్లోంచి ఎప్పుడూ వచ్చే కర్పూరం, సాంబ్రాణి, అగరుబత్తిల వాసన నిత్యం ధూపదీప నైవేద్యాలందుకొంటున్న దేవాలయాలను గుర్తుకు తెచ్చేలా ఉండేది. ఇంట్లో పూజ అయ్యాక హరిరామ శాస్త్రి (రామశాస్త్రి తండ్రి) బైటకి వచ్చి బైట నిలబడిన జనాలందరికీ తన రాగి చెంబులోని తీర్థాన్ని ఓపిగ్గా పోసేవాడు. తరువాత అతని భార్య ప్రసాదం పంచేది. మునసబైనా, మోతుబర్లైనా వాళ్ల నీడ తన మీద పడుతుందేమో, వాళ్ళు పీల్చిన గాలి తాము పీల్చాలేమో అన్నట్లు ఓ అడుగు పైనుంచే వాళ్లకు తీర్థ ప్రసాదాలిచ్చేవాడు. మంచి జరుగుతుందన్న నమ్మకంతో గ్రామస్తులు తీసుకుపోయే వాళ్ళు.

అతనికి గ్రామంలో పొలాల గురించి కాని, ప్రజల గురించి కాని తెలియని విషయమంటూ లేదు. రబీ, ఖరీఫ్ కాలాల్లో నౌకర్లనే ఇంటి దగ్గరికి పిలిపించుకొని గ్రామలెక్కలు రాసేవాడు. తహశీల్దారు వస్తే తప్ప బైట కాలు పెట్టి ఎరగడు. తన తండ్రి సంపాదించిన పది ఎకరాలు మాగాణి మీద వచ్చిన గుత్తగింజలు కరణీకం ద్వారా వచ్చే ఆదాయం తప్ప మరేది ఆశించే వాడు కాదు. కానీ దుర్వాసుని మించి కోపిష్టి. తన కులం గొప్పదని, తాను కారణజన్ముడని మిగతా వారంతా అల్పులని భావన కలిగి, సంప్రదాయపు ముసుగులో మతమౌఢ్యం నరనరాన వంట పట్టించుకొన్న ఓ అహంకారి. అదే తన పతనానికి కారణమవుతుందని అతను కలలో కూడా ఊహించి ఉండడు. హరిరామ శాస్త్రికి ఒక్కగానొక్క కొడుకు రామశాస్త్రి. పట్నంలో తమ బంధువుల దగ్గరుంచి చదివిస్తున్నాడు. భార్య వంటింటికి, పూజా గదికి మాత్రమే పరిమితం. ఇక మిగిలింది ఆండాళ్ళు. ఇంట్లో పనులన్ని చూసే శాస్త్రి దూరపు బంధువు. ఏ దిక్కులేని వితంతువు. వేళ కింత భోజనం తప్ప జీతం రాళ్లాశించని పని మనిషి.

రోజూలాగే ఆమె ఏటికెళ్లి చెలిమి తీసి బిందెకు నీళ్లు నింపుకొని పొలం గట్టుమీద జాగ్రత్తగా భయం భయంగా నడవ సాగింది.. ఎవరైనా తనను తాకుతారేమోనని. ఇంతలో ఓ పిల్లవాడు 'పాము పాము' అని అరుస్తూ గట్టు వెంట ఆమెకెదురుగా పరిగెత్తుకరాసాగాడు. ఆండాళ్లుకు గుండె ఆగినట్టయింది. అడుగు ముందుకు పడలేదు. పాము భయంతో కాదు. ఆ పిల్లవాడు వచ్చి తనను ఎక్కడ తాకుతాడోనని!. చుట్టూ వరి నాట్లు వేసి ఉండడంతో పక్కకు వెళ్లేందుకు వీలు లేదు అంతా బురదే. 'దూరం దూరం' అంటూ గట్టిగా అరవ సాగింది. వాటిని వినిపించుకోకుండా పాము భయంతో ఆమెను తాకుతూ వెళ్ళి ఆమె వెనక నిల్చున్నాడు. పిల్లవాడు తాకగానే కంపించిపోయిందామె. 'ఎంతపని చేసావురా వెధవా' అంటూ అంత దూరం నుంచి మోసుకొచ్చిన బిందెడు నీళ్లను నెత్తిన కుమ్మరించుకుంది. పిల్లవాడికి మొదట ఆమె చేసిన పని అర్థం కాలేదు. అర్థమయ్యాక వాడికి పాము భయం పోయి ఆమెను ఏడిపించాలన్న చిలిపి కోరిక బయలు దేరింది. ఆమె ఏట్లో నీళ్లు తీసుకుని కొద్ది దూరం రాగానే అటూ ఇటూ చూసి మళ్లీ ఏడిపించాడు. ఆండాళ్లు పిచ్చి కోపంతో ఊగిపోయింది. తరువాత తన అశక్తతకు కంట్లో నీళ్లు తిరిగాయి. మరుసటి రోజు అదే తంతు. విషయం హరిరామ శాస్త్రికి చెప్పటంతో అగ్గిమీద గుగ్గిలంలా ఎగిరిపడ్డాడు. వాడి నాన్నను పిలిచి కోప్పడటంతో వాడి

చేష్టలు ఆగినా విషయం తెలిసిన వాడి స్నేహితులు ఎవడో ఒకడు ఆమెను ఏడ్పించడం మానలేదు.

అలాంటి స్థితిలో ఒక రోజు తీర్థం కోసం ఆ పిల్లవాణ్ని వెంట పెట్టుకొని వచ్చింది అతడి అమ్మ. వాడు వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లినా తగ్గకపోవడంతో పిచ్చి నమ్మకంతో వచ్చింది అక్కడికి. వాణ్ని చూసి గుర్తుపట్టిన హరిరామ శాస్త్రికి కోపం ముంచుక రాగసాగింది. పిల్లవాడు శాస్త్రిని గమనించే స్థితిలో లేడు. చాలా సేపు నిలబడి ఉన్నాడేమో నీరసంగా తల్లి పట్టుకొని నడిపిస్తుంటే ముందుకు నడుస్తున్నాడు. హరిరామ శాస్త్రి దగ్గరకు రాగానే ఆమె పిల్లవాడిని వదిలి హరిరామ శాస్త్రికి రెండు చేతుల్ని జోడించడంతో పిల్లవాడు పట్టు వదలటంతో తూలి హరిరామశాస్త్రి మీద పడ్డాడు. అంతే అతనికి కోపం తారా స్థాయినంటుకొంది. వాడు ఏ స్థితిలో పడ్డాడన్న ఆలోచన కలగలేదు అతనికి. ఆండాళ్లను ఆట పట్టించటమే కాకుండా తనను కూడా ఆట పట్టిస్తున్నాడన్న మితిమీరిన కోపంతో ఊగిపోతూ కాలితో బలంగా తన్నాడు. జ్వరంతో నీరసంగా ఉన్న పిల్లవాడు సమ్మెటలాంటి శాస్త్రి కాలి దెబ్బతో బాధగా అమ్మా అని అరుస్తూ బంతిలాగ ఎగిరి రాతి బండమీద పడటం.. తల పగిలి తుది శ్వాస వదలడం క్షణాల్లో జరిగిపోయాయి.

చూస్తున్న జనాలకి ఏం జరిగిందో తెలియక క్షణకాలం బొమ్మల్లాగా నిలబడిపోయారు. తేరుకొన్న పిల్లవాడి తల్లి.. రక్తంతో తడిసి విగతజీవుడైన తన కొడుకును పరుగున వెళ్లి వొళ్లోకి తీసుకొని మిన్ను మిన్ను ఏకమయ్యేలా గుండెలు పగిలేలా ఏడుస్తూ... హరిరామ శాస్త్రిని శాపనార్థాలు పెట్టసాగింది. నిమిషాల వ్యవధిలోనే ఊరు ఊరంతా అక్కడికి చేరుకొంది. గుండెలు పిండేలా ఉన్న ఆ దృశ్యం చూసి మండే గుండెలతో... ఎన్నో ఏళ్లుగా వంగి వంగి దండాలు పెట్టిన చేతుల్తోనే దండనకు సిద్ధమయ్యారు. సమయానికి ఊరి మునసబు రాకపోయినట్లైతే హరిరామశాస్త్రి మీద పడి చావ గొట్టేవారే. వాళ్ల ఆగ్రహానికి మునసబు నక్క తెలివితో అడ్డుకట్ట వేశాడు. పోలీసు కేసు లేకుండా కొద్ది భూమి పిల్లవాడి తల్లిదండ్రులకిచ్చేటట్లు పంచాయితీ చేశాడు. కాని హరిరామశాస్త్రి ఆ సంఘటనను జీర్ణించుకోలేకపోయాడు. తన మూలంగా ఒక పిల్లవాడు చనిపోవడం, దేవుడిగా చూసిన ప్రజల ముందు అవమానపడటం అతన్ని నిస్తేజుణ్ని చేశాయి. ఆ రోజు నుంచి గంట గణగణల్లేవు. ధూపదీప నైవేద్యాలు లేవు. మూసిన తలుపులు తెరుచుకోలేదు. తరువాత ఒక నిశ్చయానికి వచ్చిన హరిరామ శాస్త్రి కొడుకు రామశాస్త్రికి కుటుంబ వ్యవహారాలు అప్పజెప్పి కాశీకి వెళ్లిపోయి తిరిగిరాలేదు. రామ శాస్త్రి అర్థాంతరంగా చదువు చాలించి కరణం పని చేపట్టాడు. అతని తల్లి కొంతకాలానికి మరణించింది. ఆండాళ్లు మరో బంధువు ఇంటికి వెళ్లి పోయింది. సంసారం చిన్నాభిన్నం కావడంతో దూరపు బంధువులు రామశాస్త్రికి పెళ్లి చేసి ఓ ఇంటివాణ్ని చేశారు. పట్నం పోకడలకు అలవాటు పడ్డ రామశాస్త్రి కరణీకం వల్ల వచ్చే డబ్బులు సరిపోక ఆస్తి హారతి కర్పూరంలా కరిగిపోయి చివరికి ఉంటున్న ఇల్లు మిగిలింది. ఇంతలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం గ్రామాధికారి వ్యవస్థను రద్దు చేసి కరణం, మునసబులను తీసేసి గ్రామ సహాయకుల్ని నియమించింది. దాని మీదనే ఆధారపడి జీవనం గడిపే రామశాస్త్రి ఓ మామూలు వాడైపోయాడు. సిగ్గు విడిచి పలకరించినా ఏమైనా సహాయం అడుగుతాడేమోనని తప్పించుకుపోయేవాళ్లు కొంత మంది. వట్టిచేతుల్తో సానుభూతి తెలిపేవాళ్లు కొందరు. రైతులకు కావాల్సిన ప్రభుత్వ పనులకు సాయం చేస్తూ గడుపుకొచ్చాడు రామశాస్త్రి.

కొన్ని రోజులకు రామశాస్త్రి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. రైతులకేమో ఇతనితో పని పడలేదు. ఇంట్లో బియ్యపు గింజలు కరువయ్యాయి. అప్పిచ్చే నాధుడు లేడు. పూట గడవడం గగనమైంది. భార్య తరపువారి పరిస్థితి అంతంత మాత్రమే. పట్నం వెళ్లి ఏదైనా ఉద్యోగం చేయాలన్నా చదువు అంతంత మాత్రమే. గుమస్తా పనిచేసేందుకు అహం అడ్డు.



వారం రోజుల నుంచి ఇంటి పాడి ఆవు పాలే వాళ్లిద్దరి ఆకలిని తీరుస్తున్నాయి. గ్రామ సహాయకుడు పంట అజమాయిషీకి వస్తూ తన సహాయం కోరడంతో కొండంత ఆశ పుట్టుకొచ్చింది రామశాస్త్రికి. దూరం నుంచే ఖాజామియ్యా, నర్సితో పాటు వస్తున్న విలేజ్ అసిస్టెంట్‌ను చూసి ఇంట్లో నుంచి బైటకు వచ్చి నమస్కారం పెట్టిన రామశాస్త్రికి, ప్రతి నమస్కారంగా తల ఊపుతూ... కరచాలనం చేయడానికి చేయి చాపుతూ 'ఇదేనా శాస్త్రి మీ ఇల్లు' అన్నాడు. వయస్సులో పెద్దవాడైన తనని, బ్రాహ్మణుడైన తనని అలా పేరుతో పిలుస్తూ ఏక వచన ప్రయోగం చేయడం కలుక్కుమంది శాస్త్రికి. అయిష్టంగా అంటీ అంటనట్లు చేయి అందిస్తూ.. "మంచినీళ్లు తాగుతారా టిఫిన్ చేశారా" అడిగాడు ఆత్రుతగా. "లేదు శాస్త్రి"

ప్రాణం లేచి వచ్చినట్లైంది రామశాస్త్రికి. "ఒరే ఖాజా" అని పక్కకు పిలిచి "నువ్వు సర్పంచి దగ్గరకు వెళ్లి డబ్బు తీసుకొని చెప్పిన సరుకులు తీసుకురా త్వరగా వెళ్లు" అంటూ తొందర పెట్టాడు.

"ఏమిటి? ఎక్కడికీ పంపుతున్నావ్ అతణ్ని" అర్థం కాక అడిగాడు విలేజ్ అసిస్టెంట్. "అబ్బే ఎక్కడికీ లేదు. మీరు కొద్దిసేపు కూర్చొండి. పది నిమిషాల్లో టిఫిన్ రెడీ చేయిస్తాను. మీరు నమ్మకంగా వస్తారని తెలియదు. లేకపోతే ఈ పాటికి టిఫిన్ రెడీగా ఉండేది. అరే నర్సిగా రెడ్డిగారింట్లోకెళ్లి కుర్చీ పట్టుకురాపో" అని పురమాయించాడు.

"మీకా శ్రమెందుకండి హోటల్ ఏదైనా ఉంటే.. అక్కడే టిఫిన్ చేసి అజమాయిషీ పోదాం పదండి." అన్నాడు విలేజ్ అసిస్టెంట్. ఆ మాటకు కుర్చీల కోసం పోతున్న నర్సిగాడు ఆగిపోయాడు. ఎవరైనా అధికార్లు గ్రామానికి వస్తే వాళ్లకు వండి పెట్టే ఓపిక తీరిక లేని గ్రామం అది. అందుకే దానికి కావాల్సిన దినుసులన్నీ రామశాస్త్రికిస్తే భోజనం ఏర్పాట్లు చేసేవాడు. అలా తనూ ఓ ముద్ద పడేవాడు. ఈ మధ్యనే కొత్తగా హోటల్ పడటం, విలేజ్ అసిస్టెంట్ హోటల్‌కి వెళ్దామనటంతో రామశాస్త్రి ఆశకు దెబ్బ తగిలింది. జీవం లేని నవ్వుతో.. కోపాన్ని దిగమింగుతూ "అలా చేస్తే సర్పంచ్‌కు తల కొట్టేసినట్లుంటుంది. ఆయన ఫీలవుతారు. ఎవరు ఆఫీసర్లు వచ్చినా మా ఇంటే చేయి కడగాల్సిందే." అని అన్నాడు రామశాస్త్రి.

బీదరికానికి చిహ్నంగా ఉన్న ఆ ఇంటిని, రామశాస్త్రిని చూసి అనవసరంగా అతన్ని ఇబ్బంది పెట్టడమెందుకని మరేం పర్వాలేదు "శాస్త్రి వెళ్దాం పదా" అంటూ మరో మాటకు ఆస్కారమియ్యకుండా ముందుకు నడిచాడు. కాని నిజమేమిటో తెలిస్తే అలా చేసుండేవాడు కాదేమో?

నోటి దగ్గరకొచ్చిన ముద్ద నేలపాలైనట్లు రామశాస్త్రి ముఖం పాలిపోయింది. చేసేది లేక "టిఫిన్ అంటే వద్దన్నారు. భోజనమన్నా తప్పక తినాలి మా ఇంట్లో. హోటల్‌లో భోజనం దొరకదు" అంటూ ఇప్పుడే వస్తానని చెప్పి ఇంట్లోకి నడిచాడు రామశాస్త్రి. రెండు చెంబులు నీళ్లు గుమ్మరించుకొని, చెంబుడు నీళ్లు తాగి ఆ తరువాత గ్లాసుడు పాలు తాగుతూ కడుపు నింపుకొంటున్న శాస్త్రిని చూసి కంట తడిపెట్టుకున్న భార్యను చూసి "ఎందుకే పిచ్చిదానా ఏడుస్తావ్ మనకెంత ప్రాప్తమో అంత" అంటూ తన కంట్లో నీళ్లు భార్యకు కనపడనీకుండా బయటకు నడిచాడు.

● ● ●

వాళ్లు హోటల్లో టిఫిన్ చేస్తుంటే తానేం చేయాలని మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ రామశాస్త్రి నడుస్తుంటే... సర్పంచ్ కోసం వెళ్లిన ఖాజామియ్యా వట్టి చేతుల్తో ఎదురయ్యాడు. "ఏమైందిరా వట్టి చేతుల్తో వచ్చావ్" అన్నాడు ఆదుర్దాగా. "ఇంట్లో సర్పంచ్ లేడు సామి పొలంకాడికి పోయినాడంట. మనం పోయేకాడ్నే కదా... ఆయన పొలం. ఆడ్నే అడుగుతా, నేను పొద్దుటే సద్దికూడు తిన్లా ఏదో ఒకటి తినొస్తా..!" అంటూ ఖాజా కూడా హోటల్ వైపు వెళ్లాడు.

పెనం మీద దోసెల్ని నెయ్యి వేసి కాలుస్తుంటే వస్తున్న వాసన ఘుమఘుమలాడుతూ శాస్త్రి నాసికలకు తాకింది. దోరగా కాలుతున్న దోసెలపైన పప్పుల పొడి చల్లి లోపల ఆలుగడ్డ కుర్మాను చూసి శాస్త్రి నోట్లో నీళ్లూరాయి. బలవంతంగా దాని మీద నుంచి దృష్టిని మరల్చుకున్నాడు. అప్పుడే రామశాస్త్రిని చూసిన విలేజ్

అసిస్టెంట్ "రా శాస్త్రి నువ్వు టిఫిన్ చేద్దువు"అన్నాడు. హోటల్ నుంచి వస్తున్న వాసనలు.. కడుపులో ఆకలి.. మనసును ఊరిస్తుంటే జిహ్వా చాపల్యాన్ని చంపుకోలేక ఓ అడుగు ముందుకు పడింది. కాని సంప్రదాయ, ఆచార వ్యవహారాలు, కులం అడ్డుగోలుగా నిలబడి ఆహాకారాలు చేస్తుంటే వాటిని దాటలేని అశక్తుడిగా రెండడుగులు వెనక్కి వేస్తూ... "మీరు కానీయండి. నా టిఫిన్ అయ్యింది లెండి." అని అక్కడ నిలబడలేక వడివడిగా ముందుకు నడిచాడు. తన చేతగానితనంతో పస్తులుంటూ... భార్యను పస్తులతో చంపుతున్న నికృష్ట జీవితం చూసి విరక్తి కలిగింది.. రామశాస్త్రికి. అజమాయిషీ పని మొదలైంది. కనుచూపు మేర ఉన్న సర్వే నెంబర్లు గురించి తెలుపుతూ పంట చెప్పసాగాడు. కొత్తగా వచ్చిన విలేజ్ అసిస్టెంట్‌కు అవగాహన లేకపోవటంతో అతను చెప్పింది రాసుకొంటున్నాడు. రామశాస్త్రి ఆలోచనన్నీ సర్పంచ్ దొరుకుతాడా? డబ్బులిస్తాడా? డబ్బులివ్వకపోతే?...ఖాజామియ్య కోసం చూపులు వెతుకుతున్నాయి. ఓ గంట గడిచిపోయింది. ఎదురు చూస్తున్న ఖాజామియ్యా వచ్చి సర్పంచ్ పొలం దగ్గర లేడని మామిడి తోట దగ్గరకు వెళ్లాడని చెప్పిన కబురు వినగానే రామశాస్త్రి వళ్లంతా సొమ్మసిల్లినట్లయింది. రామశాస్త్రికి ఆశ చావక మామిడి తోట దగ్గరికి పోలేక పోయావు అన్నాడు దీనంగా. దూరంగా చూస్తూ "ఆ వస్తున్నది రామయ్యే కదూ" అన్నాడు రామశాస్త్రి. దానికి తలూపాడు ఖాజా. తన పాలేరు పెద్ద పెద్ద చేపలు పట్టుకొని ముందు నడుస్తుంటే వాడి వెనకే గంభీరంగా నడుస్తూ వచ్చాడు రామయ్య. వాళ్లు దగ్గర పడగానే చేపల వాసనకు ముక్కు మూసుకున్నాడు రామశాస్త్రి. అది చూసి పాలేరుతో "యాడికిరా అట్టా సామిమీదకి పోతుండావ్ సామికి తాకిస్తావా ఏంది" అని గట్టిగా అరిచి రామశాస్త్రితో ఎవరు సామి ఆ కొత్తాయన అని అడిగాడు.

"మన ఊరికి కొత్తగా వచ్చిన విలేజ్ అసిస్టెంట్. పంట అజమాయిషీ చేయిస్తున్నా. అన్నట్లు ఆయనకు భోజనం ఏర్పాటు చేయాలి. సర్పంచ్ అందుబాటులో లేడు" అంటూ నసిగాడు రామశాస్త్రి.

"సరే దానిదేముందిలే ఖాజాను పంపు డబ్బులిస్తా" అన్నాడు. రామశాస్త్రికి ప్రాణం లేచి వచ్చినట్లయింది. పెద్ద ఖజాన తన సొంతమైనట్లు ముఖం వెలిగిపోయింది. ఖాజాతో "రామయ్య వెంట వెళ్లరా" అన్నాడు సంతోషంగా. "నమస్కారం సార్" అంటూ విలేజ్ అసిస్టెంట్ చేతులు కలిపాడు రామయ్య. విలేజ్ అసిస్టెంట్ ప్రతిగా కరచాలనం చేస్తూ "ఎవరు మీరు"అన్నాడు. శాస్త్రి కల్పించుకొని "ఈయన రామయ్య అని ఈ ఊరికి పెద్ద మోతుబారి రైతు" అని చెప్తుంటే, శాస్త్రి మాటలకు మధ్యలోనే దూరి "నా పేరు రామయ్య అండి. సర్పంచ్ నాకు తమ్ముడు వరసౌవతాడు. అద్దదిగో ఆ కనపడే ఈత సెట్ల వరుకు ఉండే పాతికెకరాలు మాగాణి మనదే" అన్నాడతను గర్వంగా.

"ఉహూ పెద్ద మోతుబరి రైతువేనన్నమాట. ఇత నెవరు మాంచి బొమ్మడాయిలు కొరమీన్లు పట్టుకొస్తున్నాడే" అన్నాడు.. చేపల్ని చూస్తు విలేజ్ అసిస్టెంట్.

"ఈడు మా పాలేరులెండి. సెరువులో పట్టిండు. సెరువులో సేపలకు కూడా నేనే కాంటాక్టు తీసుకున్నాలే. దాంట్లో బొమ్మడాయిలు, కొరమీన్లే కాదు.. మట్టగిడెసలు వాలుగులు కూడా దండిగుండాయి. సేపల గురించి మీకు బాగా ఎరికైనట్టుండాదే సూడ గానే చెప్పేసారు."

"అవును పిల్లప్పుడు సెలవుల్లో చెరువు దగ్గరికి పోతే నా మాదిరిగా చేపలు పట్టేవాళ్లు లేరు మా ఊళ్లో"

"అట్టాగా సేపలంటే సానా ఇట్టమున్నట్టుండాదే మద్దినేలకి భోజనానికి మా ఇంటికి రండి మా ఆడది బాగా రుచిగా సేస్తది." అని రామయ్య విలేజ్ అసిస్టెంట్‌ను భోజనానికి పిలవడంతో శాస్త్రి నెత్తిమీద బండ పడబోతున్నట్లనిపించింది. శాస్త్రి కొండచరియల మీద నుండి లోయలోకి పడిపోతున్న వాడిలా అయిపోయాడు. కడుపులో పేగులు అరుస్తున్నాయి. అతను చెప్పలేని బాధ తాము చెప్తున్నట్లు కాళ్లు చేతులు అతనిపై సమ్మె చేస్తున్నట్లు నడవడానికి సహకరించకపోవటంతో గట్టు మీద కూలబడ్డాడు కొద్ది సేపు. తరువాత యాంత్రికంగానే అజమాయిషీ చేసాడు ఒంటి గంట వరకు. సర్పంచ్ బోరు బావి దగ్గర మోటరాడుతుంటే కాళ్లు చేతులు కడుక్కొని ముఖం మీద నీళ్లు చల్లుకొని నీళ్లు తాగాడు కడుపునిండా. విలేజ్ అసిస్టెంట్ రామయ్య ఇంటికి భోజనానికి పోతూ "శాస్త్రి ఈ అజమాయిషీ ఏమిటో నాకు తలకెక్కడం లేదు. ఈ సీజన్‌కు నువ్వే కానిచ్చేయ్. నీ కష్టానికి తగ్గ ఫలితముంటుందిలే" అన్నాడు.

అతడేమైనా డబ్బు ఇస్తాడేమోనని ఆశగా చూస్తుంటే.. అతని చూపుల్ని అర్థం చేసుకొన్న వాడిలా "ఏమైనా కేసులుంటే తీసుకో నీకు అందులో అంతో ఇంతో ఇస్తాలే" అన్నాడు విలేజీ అసిస్టెంట్.. ప్రస్తుతానికి ఏమి లేదన్నట్లు. విలేజ్ అసిస్టెంట్‌తో పాటు పోతున్న ఖాజామియ్యా "దస్తరం మల్ల తెచ్చిస్తాలే" సామి అంటూ వెళ్లి పోయాడు. శాస్త్రి ఒక్కడే నీరసంగా ఇంటి దారి పట్టాడు.

● ● ●

చీకటి పడింది. దీపం వెలిగించేందుకు నూనె కూడా లేని ఆ ఇళ్లు చీకట్లో గుహలా ఉంది. నిరాశగా నీరసంగా నులక మంచం మీద పడిపోయి ఉన్నాడు.. రామశాస్త్రి. అతని భార్య లోపల ఎక్కడో ముడుచుకొని పడుకొని ఉంది. కుక్కలు మొరుగుతుండడంతో ఎవరో వస్తున్న అలికిడి విని కూడా కళ్ళు తెరిచి చూసేందుకు ఓపిక లేక అలాగే ఉండిపోయాడు రామశాస్త్రి. అక్కడికి వచ్చిన ఖాజామియ్యా ఆ చీకట్లో ఏమి కనపడక జేబులోంచి అగ్గిపెట్టి తీసి వెలిగించి చుట్టూ పరికించి చూస్తూ "సామి సామి" అని పిలిచాడు.

పిలుపు విని 'ఏరా ఖాజా' అన్నాడు నీరసంగా మంచం మీద నుంచే. ఖాజా మంచం దగ్గరకొచ్చి చంకలో దస్త్రం కింద పెడ్తూ.. "ఏంది అప్పుడే లాంతరులాపి నిద్రపోతుందారే" అంటూ, మళ్లీ ఒక అగ్గి పుల్ల గీసి ఆ వెల్తురులో పీక్క పోయిన శాస్త్రి ముఖాన్ని చూసి చలించిపోయాడు. శాస్త్రి వారం రోజుల క్రితం ఇంట్లో బియ్యం నిండుకొన్నాయని... అతను పంపగా చాలా మంది దగ్గరికి పోయి వట్టి చేతుల్తో తిరుగొచ్చిన విషయం గుర్తుకొచ్చింది. అంటే వారం రోజుల్నుంచి శాస్త్రి, అతని భార్య పస్తులున్నారా?

కడుపులో ఏదో దేవినట్లన్పించింది ఖాజాకు. "మీ వాలకం సూత్తుంటే సానా దినాలు నుంచి పస్తులున్నట్టుండారే? ఏంది సామి నువు సేసే పని. ఇట్టాగైతే మీరెట్టా బతుకుతారు. సదువు రానోళ్లే కూలి నాలి సేసుకొని బతుకుతుంటే మీరేంటి. కూటికి, గుడ్డకు రాని ఆచారం.. మడి మట్టి అని గిరి గీసుకొని పస్తుల్తో బతుకుతుండారు. బతికేందుకు సెడ్డ పని సేయకుండా... మిగితా ఏంది సేసినా తప్పేంటి" అన్నాడు శాస్త్రి మీద జాలి పడుతూ.

శాస్త్రి నోటమాట రాక మౌనంగా ఉన్నా, ఆయన కంట్లోని నీళ్లు 'నేనేం చేయగలన్రా' అన్నట్లు ఉబికి చెంపల మీద నుంచి ధారాపాతంగా కారుతున్నాయి.

"ఏంది సామి పలకవు" అని ఖాజామియ్యా అనగానే.. రామశాస్త్రి గుండెల్లోని దు:ఖాన్ని తమాయించుకొని "నేనేం పాపం చేసానని నాకీ శిక్ష" అంటూ బోరున ఏడ్వసాగాడు చిన్న పిల్లాడిలా!

ఖాజామియ్యాకు కంట్లో నీళ్లు తిరిగాయి. రామశాస్త్రి భుజం మీద చెయ్యి వేసి ఓదార్చి ఊరటనివ్వాలని మనసు ఉవ్విళ్లూరుతున్నా... చేతులు రాలేదు ముందుకు అంటూ మంటూ అడ్డొచ్చి.

"బాధ పడకండి. మగాళ్లే మీరట్టా బాధ పడితే ఎట్టా. నిన్నటి నుంచి మీ తపన సూసి ఏందో అనుకున్నా. మీరు పస్తులుండారని తెలిసి సావలా. మీరేం అనుకోకుంటే కొద్దిగా బియ్యం, కందిపప్పు, వెచ్చాలు తీసుకొత్తా. వంట సేసుకొని ఎంగిలి పడండి. నాను ఇంట్లోదేను లెండి. అంగట్లో తెస్తా. ఇట్టాంటి దారునం నేను చూడలేను." అని ఖాజా చెబుతుండగా ఆ మాటలకు తన మీద తనకే అసహ్యామేసింది.. రామశాస్త్రికి. కుక్కి మంచంలో లేవలేక లేచాడు.. కూరుకుపోయిన మౌఢ్యం ఊబిల్లోంచి బైటకి వచ్చినట్లు.

"వద్దురా! సరుకులు అవేమి ఇప్పుడొద్దు. అవి చేసే ఓపిక మీ అమ్మయ్యకు లేదు. కానీ, చూడు గువ్వలా ఎలా ముడుచుకుపోయి పడుందో. శ్రమ అనుకోక పోతే మీ ఇంట్లోనే ఇంత అన్నం, కూరా చేసుకొని తీసుకొని రారా" అన్నాడు. కన్నీళ్లు కారుతుంటే బొంగుర గొంతుతో. "సామి...!" అన్నాడు ఖాజామియ్యా గద్గద కంఠంతో చితికిన బతుకుల దీనస్థితి చూసి!

"అవునురా! నువ్విన్నది నిజమే. అంతే కాదు ఇంతకు ముందు నువ్వన్నదీ నిజమే. కూడు గుడ్డా పెట్టలేని వాటి కోసం పాకులాడటమెందుకురా! మనిషిని మనిషిలా చూడలేని ఈ మూఢత్వమెందుకురా! బతికేందుకు ఏదో ఒకటి చేస్తా. అందరిలో కలుస్తా..!" అన్నాడు రామశాస్త్రి.. ఖాజా భుజం మీద చేయి వేస్తూ కృతజ్ఞతగా! పాడ్యమి నాటి చంద్రుడు ఆలస్యంగా ఆకాశం మీదికి వస్తున్నాడు.... చీకటి తరిమేస్తూ వెన్నెల్ని నింపుతూ!

✦

కొత్త పుస్తకాలు

సామాజిక మూలాల ఆవిష్కరణ

ఆధునిక శాస్త్ర సాంకేతిక ఫలాలను పెట్టుబడిదారులు గుప్పిట్లో పెట్టుకుని తమ అవసరాలకు అనుగుణంగా కులాలను, వర్గాలను ఉపయోగించుకోవడాన్ని చూస్తున్నాం. అయితే సమాజంలో ఉన్న కులాలు దేనికవే ప్రత్యేకమైన చారిత్రక మూలాలను కలిగి ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అనాగరిక దశ నుంచి నాగరికత దశ వైపు మనిషిని నడిపించిన సామాజిక వర్గం ఒకటుంది. తెలుగు రాష్ట్రాల్లో వారిని నాయీ బ్రాహ్మణులంటున్నా మిగిలిన చోట్ల రకరకాల పేర్లున్నాయి. గ్రామాల్లోని ఫ్యూడల్ వ్యవస్థలో కేవలం 'మంగలి' పనిగా విపక్షకు గురౌతున్నదీ వారే. వారి సామాజిక మూలాలను 'తొలివైద్యులు' అనే పరిశోధక గ్రంథం ద్వారా అన్నవరపు బ్రహ్మయ్య విశ్లేషణాత్మకంగా ఆవిష్కరించారు. తొలిదశ మానవులైన హోమోసేపియన్స్ తమ శరీరం మీద వెంట్రుకలను తొలగించుకోవడమే మానవ నాగరికతా పురోగమన పరిణామంలో కీలకమైన

తొలి వైద్యులు
రచయిత: అన్నవరపు బ్రహ్మయ్య
పేజీలు: 128,
ధర: 120రూ.
ప్రతులకు: రచయిత, హెచ్.నెం. 70-11-13/ఏ, భవానీ పురం, విజయవాడ - 520012,
ఫోన్: 9440320886

విషయం. అప్పటినుంచీ క్షురకర్మ మనిషి దైనందిన జీవనంలో ఒక భాగంగానే కొనసాగుతోంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే క్షురకర్మ నుంచి శస్త్ర చికిత్సల వరకూ నాయీ బ్రాహ్మణ సమాజికవర్గం వారు ఎన్ని సేవలను ఏఏ దశల్లో ఈ సమాజానికి అందిస్తూ వస్తున్నారో, వారి సాంస్కృతిక విశేషాలేమిటో రచయిత తన పరిశోధనా వ్యాసాల ద్వారా సోదాహరణంగా వివరించారు. మనిషిని మంగళ ప్రదంగా తీర్చిదిద్దే వీరంతా ఎలా అణచివేతకు దోపిడీకి గురౌతున్నారో తెలుసుకోవడానికి వారి సామాజిక మూలాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్న రచయిత ప్రయత్నం అభినందనీయం. ఈ పుస్తకం కేవలం ఒక కులం చరిత్ర మాత్రమే కాదు. శ్రమజీవుల సేవల్లో భాగమైన నాగరికత ఎలా సుసంపన్నమైందో తెలుసుకోవడం ఒక బాధ్యతగా భావించేవారికి అక్షర నిధి. దేశ చరిత్రలో ఈ సామాజిక వర్గం వారు మహాసామ్రాజ్యాలు స్థాపించిన అంశాలను కూడా రచయిత వివరించారు. సామాజిక ఉద్యమాలలో ఉన్నవారు, సమాజం పట్ల బాధ్యతగా ఉన్నామని భావించేవారు తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకం ఇది.

- బెందాళం క్రిష్ణారావు

మాయలు, మంత్రాలు లేని మహాభారతం

మాయలు, మంత్రాలు, అద్భుతాలు,ఆశ్చర్యాలు లేని మహాభారతాన్ని ఊహించగలరా? అవేమి లేకపోతే మహాభారతం ఎలా అవుతుందంటారా? ప్రముఖ రచయిత నాయుని కృష్ణమూర్తి తాజా రచన జయమ్ (?)లో ఆ అద్భుతాన్నే చేశారు. మహాభారత మూలకథ జయమ్‌ను నవలారూపంలో పాఠకుల ముందుంచడానికి ఆయన భారీ పరిశోధనే చేశారు. వాటి వివరాలను పుసక్తం చివరన అందించారు. నవలీకరించడానికి కొంత స్వేచ్ఛ తీసుకున్నప్పటికీ మహాభారతంలోని పాత్రల స్వరూప, స్వభావాలు, ప్రవర్తనలో ఎటువంటి మార్పు కనపడకుండా అవసరమైన జాగ్రత్తలూ తీసుకున్నారు. పుస్తకం ముందుభాగంలోనే 'మహాభారత గౌరవాన్ని కాపాడుతూ రచనను కొనసాగించాను' అని ఆయనే చెప్పారు. మాయలు, మంత్రాలు, వరాలు, శాపాల ప్రస్తావన లేకపోయినప్పటికీ ఆద్యంతం ఆసక్తికరంగా, కొన్ని చోట్ల ఉత్కంఠభరితంగా సాగేలా నవలను తీర్చిదిద్దడంలో నాయుని సఫలీకృతులైనారు. దాదాపు 364 పేజీల కథనంలో సాగదీసినట్టుగానీ, కృతకంగా ఉన్నట్టుగానీ అనిపించకపోవడం విశేషం.

పుస్తకం : జయమ్ (?) మహాభారతం మూల కథకు నవలారూపం
రచయిత : నాయుని కృష్ణమూర్తి
ప్రచురణ : విజయవాణి ప్రింటర్స్ చిత్తూరు జిల్లా
వెల : రూ.250

ఎన్నిసార్లు విన్నా, చదివినా ఏమాత్రం విసుగు పుట్టని మహాభారతం కథ నాయుని కలంలో మరింత ఆసక్తికరంగా రూపుదిద్దుకుంది. వేలాదిమంది సైనికులతో పాటు బంధుమిత్రులను, సన్నిహితులను యుద్ధంలో హతమార్చిన తరువాత రాజ్యాధికారాన్ని చేపట్టడానికి వస్తున్న పాండవులను మృతుల కపాలాల మీద నడిచి వస్తున్నట్లుగా అన్వర్ గీసిన ముఖచిత్రం నవలా శీర్షిక జయమ్(?)కు తగినట్టుగా, ఆకట్టుకునే విధంగా ఉంది.

- వి.రాజగోపాల్

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

మెయిల్ అడ్రస్:
snehaweekly.praja@gmail.com

-ఎడిటర్



నిండు వెలుగులు

ప్రత్యేకం

దీపావళి వెళ్లిపోయి చాలా రోజులైంది. తారాజువ్వలు, చిచ్చుబుడ్లు వెలుగులు... లక్ష్మీ బౌట్లు, టపాసుల జడల దడదడలు.... అప్పుడే మరిచిపోయాం. అయిపోయిన పండుగ గురించి, మరిచిపోయిన సందడి గురించి ఇప్పుడెందుకంటే మిగతా ప్రపంచమంతా మరిచిపోయిన, పట్టించుకోకున్నా ఈ 8 గ్రామాలు ఓ విషయాన్ని గట్టిగా గుర్తుంచేసుకున్నాయి. బాణసంచా కాల్చడం వల్ల వన్యప్రాణులు ఇబ్బంది పడుతున్నాయని 8 ఏళ్లుగా ఒక్క కాకరపువ్వొత్తి వెలిగించడంలేదు. ఓ తాటాకు బాంబు కాల్చడం లేదు.

ఈ గ్రామాలన్ని తమిళనాడులోనే ఉన్నాయి. అక్కడి శివకాశి బాణాసంచా తయారీలో పేరొందిన ప్రాంతం కావడం ఆలోచించాల్సిన విషయం. వన్యప్రాణి సంరక్షణ, ప్రకృతి పరిరక్షణ కోసం నాటి తరం ఏర్పరిచిన కట్టుబాట్లు నేటికీ ఆ గ్రామాల్లో అమలవుతూ పండుగంటే ప్రతి ప్రాణిదీ అని చాటి చెబుతున్నాయి. అలాగే విపరీత ఖర్చులతో డబ్బును కాల్చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతన్న వెతలు తగ్గించడానికే. నిండు దీపాల వెలుగుల్లోనే వారు సంతోషాల్ని చూసుకుంటారు.

ఈ రోడ్డుకు దగ్గరలోని తలకర్రై, దొడ్డకొమ్‌బై, సొలంగనై, సుందపూర్, కతిరిమలై, కక్కయానూర్, కృత్తడి, సత్యమంగళం గ్రామాల్లో మొత్తం 750 కుటుంబాలున్నాయి. అందరినీ ఆశ్చర్యపరిచే విషయం ఏంటంటే ఈ కుటుంబాల్లో ఏ ఒక్కరూ బాణాసంచా కాల్చలేదు. పర్యావరణ హితం కోసం తీసుకున్న ఈ నిర్ణయం ఏ ఒకటి రెండేళ్లదో కాదు పదిహేడేళ్ల క్రితం తాతముత్తాతలు తీసుకున్న నిర్ణయం ఇది. ఇంతకీ వారికీ నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సొచ్చిందంటే....

చెన్నయ్‌లోని సత్యమంగళం పరిసర గ్రామాలకి 15 కి.మీ. దూరంలో ఉంది వెల్లూరు పక్షిసం రక్షణ కేంద్రం. 1996లో 80 హెక్టార్లలో ఏర్పరిచిన ఈ కేంద్రానికి పర్యాటకులు ఎక్కువగా రావడానికి కారణం అక్కడకు చేరే వలస పక్షులే. సెప్టెంబర్ నుండి డిసెంబర్ మధ్య కాలంలో న్యూజిల్యాండ్, ఆస్ట్రేలియా నుండి ప్రవాహంలా వందలాది రకాల పక్షులొచ్చి చేరేవి. ఇక్కడే గూళ్లు ఏర్పరుచుకుని పిల్లల్ని పొదిగేవి. ఈ రెండు నెలల కాలం ముగియగానే గుంపులుగా ఎగిరిపోతాయి పక్షులు. వీటిని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చేవారు. సెప్టెంబర్- నవంబర్ మధ్య దీపావళి పండుగ కూడా రావడంతో పండుగరోజు వెలువడే బాణా సంచా శబ్దాల కారణంగా పక్షులు ఈ కేంద్రాన్ని విడిచి వెళుతుండేవి. వీటి రాక పూర్తిగా తగ్గిపోవటానికి దీపావళి రోజున వెలువడే శబ్దాలే కారణమని తెలుసుకున్న ఈ ఎనిమిది గ్రామాల్లోని ప్రజలు బాణాసంచా లేని దీపావళిని జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. పర్యావరణ హితం కోసం 17 ఏళ్ల క్రితం గ్రామీణ కుటుంబాల్లో వచ్చిన ఈ మార్పు నేటితరానికి మార్గదర్శకమవుతోంది.

అప్పులొద్దని..

తమిళనాడులోని శివగంగా జిల్లాల్లో ఓ మారుమూల గ్రామం ఎస్ మామ్‌పట్టి. నేడు దీపావళి పండుగ రోజు కనిపించే టపాసుల హోరు, కొత్తబట్టలు, బహుమతులు, కానుకలు ఇచ్చిపుచ్చుకునే హడావిడేమీ ఇక్కడ కనిపించదు. ఇలా పండుగ చేసుకోవాలని పదిహేడేళ్ల క్రితమే అక్కడ నిర్ణయించబడింది. గ్రామస్తులు తీసుకున్న నిర్ణయం వెనుక ఒక బలమైన కారణం లేకపోలేదు. వ్యవసాయం ప్రధాన ఉపాధిగా ఉన్న ఎస్ మామ్‌పట్టి గ్రామంలో దాదాపు అందరూ పేద, మధ్య తరగతి కుటుంబాలకి చెందిన వారే. పంట చేతికందని సమయంలో ప్రతి ఏడూ దీపావళి పండుగ రావడంతో గ్రామస్తులకు భూస్వాముల వద్ద అప్పు తీసుకోవాల్సి వచ్చేది. అధిక వడ్డీల కారణంగా అప్పు తీర్చలేని స్థితిలో ప్రతి రూపాయికి కిలో ధాన్యం చొప్పున వడ్డీ రూపంలో చెల్లించాల్సి వచ్చింది. సకాలంలో పంట అంది ఖర్చులు పోగా ఎంతైనా డబ్బు మిగిలితే అది అప్పుకు జమ వేయాల్సి వచ్చేది. ఓ పక్క పండుగ ఖర్చుల కోసం తీసుకున్న అప్పు తీర్చలేక కొందరు తీవ్ర అప్పుల బాధలతో సతమతమవుతుంటే మరో పక్క కొందరు అట్టహాసంగా పండుగ చేసుకోవడం గ్రామపెద్దలకు సరికాదనిపించింది. పండుగల కోసం చేసే ఖర్చుతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉండేందుకు మామ్‌పట్టి గ్రామంలో పండుగనే రద్దు చేయాలనుకున్నారు. ఆ ఆలోచనను ఎక్కువ మంది ఆమోదించడంతో స్థానిక కాదుకావ్‌లార్ ఆలయంలో 1958లో దీపావళి జరుపుకోకూడదనే ఒట్టు పెట్టుకున్నారు గ్రామస్తులు. అలా తమ పూర్వీకుల ద్వారా ఎస్ మామ్‌పట్టి గ్రామంలో ప్రవేశపెట్టిన ఆ ఆచారాన్ని ఇప్పటి యువత కూడా పాటిస్తున్నారు. కానుకలను ఇచ్చి పుచ్చుకుంటూ ఆట్టహాసంగా జరుపుకునే వేడుకలకు దూరంగా దీపావళి రోజు ఇక్కడి ప్రజలు హాయిగా విశ్రాంతిగా పండుగ చేసుకుంటారు.

- శారద

చికెన్ బాల్స్



కావాల్సిన పదార్థాలు:

బోన్‌లెస్ చికెన్ -200 గ్రాములు
అల్లం ముక్కలు - 1 స్పూన్
ఉల్లిపాయ ముక్కలు - 2 టేబుల్ స్పూన్‌లు
మెంతు ఆకు తురుము - 2 టేబుల్ స్పూన్‌లు
కొత్తిమీర తురుము - 2 టేబుల్ స్పూన్‌లు
పచ్చిమిరపకాయలు తురుము - 1 టీ స్పూన్
దంచిన లవంగాలు - 2
కారం - అర స్పూను
మసాలా - అర స్పూను
ఉప్పు - తగినంత

తయారు చేయు విధానం

ముందుగా చికెన్ ముక్కలను శుభ్రం చేసి మిక్సీలో వేసి బాగా మెత్తగా కైమాలా చేసుకోవాలి. తర్వాత అల్లం,ఉల్లి, పచ్చిమిరపకాయలను కలిపి పేస్ట్ చేసుకొవాలి. ఆ మిశ్రమాన్ని చికెన్ కైమాలో బాగా కలపాలి. ఈ ముద్దను చిన్న చిన్న ఉండలుగా చేసి ఆవిరిపై ఉడికించాలి. ఉడికిన తరువాత బాల్స్‌పైన సూప్ వేసుకుని తింటే చాలా రుచిగా ఉంటాయి.

మటన్ సూప్

కావాల్సిన పదార్థాలు:

మటన్ ముక్కలు - 10
అల్లం - చిన్నముక్క
వెల్లుల్లి - 3 రెబ్బలు
ఉల్లిపాయ - 1
టమోటా - 1
కందిపప్పు - 1 టేబుల్ స్పూన్
పసుపు - 2 (చిటికెలు)
జీలకర పొడరు - అర స్పూన్
కొత్తిమీర పొడరు - 1 టేబుల్ స్పూన్
మిరియాల పొడి - ఒకటిన్నర స్పూన్
పుదీనా, కొత్తిమీర ఆకులు - గుప్పెడు
నూనె - అరస్పూన్
సోంపు పొడి - పావు టీ స్పూన్
ఉప్పు - తగినంత

తయారీ విధానం:

ముందుగా మటన్ ముక్కలను శుభ్రంగా కడుక్కోవాలి. స్టౌపై కుక్కర్ పెట్టి అందులో మాంసం ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు, టమోటా ముక్కలు, అల్లం, వెల్లుల్లి పేస్ట్, కందిపప్పు, పసుపు, జిలకర పొడరు, కొత్తిమీర పొడరు ,ఉప్పు వేయాలి. కుక్కర్‌లో 3 లేదా 4 కప్పులు నీళ్లు పోసి 4 కూతలు వచ్చే వరకూ ఉంచాలి. తరువాత 10 నిముషాలు అలాగే ఉంచాలి. అలా ఉంచినందువల్ల మటన్ బాగా ఉడుకుతుంది. తరువాత మూత తీస్తే వేడి తగ్గుతుంది. దానిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. తర్వాత ఈ సూప్‌లో మిరియాల పొడి, పుదీనా, కొత్తిమీర ఆకులు వేయాలి. తర్వాత పాన్‌లో కొద్దిగా నూనెను వేడి చేసి సోంప్ పొడరను వేసి కొన్ని సెకన్లు ఉంచాలి. తర్వాత ముందుగా సిద్ధం చేసుకున్న మటన్ సూప్‌ను కలపాలి. దానిని ఒక బౌల్ లోకి తీసుకుంటే మటన్ సూప్ రెడీ.

చికెన్ సూప్ (మీల్ మేకర్ గ్రాన్యూల్స్‌తో)

కావాల్సిన పదార్థాలు

బోన్‌లెస్ చికెన్ ముక్కలు - కప్పు
ఉడికించి నీళ్లపిండేసిన మీల్ మేకర్ గ్రాన్యూల్స్ - కప్పు
పచ్చిమిర్చి - రెండు
ఉల్లిపాయ - ఒకటి
పుదీనా ఆకులు - 4
కొత్తిమీర కట్ట -1
పసుపు - చిటికెడు
ఉప్పు - తగినంత
వెల్లుల్లి రెబ్బలు -2
మిరియాల పొడి - తగినంత
ఉల్లికాడల తరుగు - కొద్దిగా

తయారీ విధానం

ముందుగా ఉల్లిపాయ, కొత్తిమీర, పుదీనా ఆకులూ, వెల్లుల్లి రెబ్బలూ, మిరియాల పొడిని మిక్సీలో వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత ఓ గిన్నెలోకి చికెన్ ముక్కలూ, మీల్‌మేకర్ గ్రాన్యూల్స్, ఉప్పు, పసుపు తీసుకుని అందులో కొత్తిమీర మిశ్రమం వేయాలి. వీటిలో మూడు కప్పుల నీళ్లూ, ఉల్లికాడల తరుగూ వేసి పెట్టి మూడు కూతలు వచ్చే వరకూ కుక్కర్‌లో ఉడికించుకుంటే వేడి వేడి సూప్ రెడీ.



బుజ్జి స్టార్

హాయ్ ఫ్రెండ్స్! నేనొక టాలీవుడ్ స్టార్‌ని. ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో గుర్తించండి?

జ: అల్లు శిరీష్

దారి కనిపెట్టండి

ఇక్కడ కనిపిస్తున్న కారు పెట్రోల్ బంక్‌కు చేరే దారిని కనిపెట్టండి.



ఏ నీడ ఎవరిది

పిల్లలూ! ఇక్కడ కొన్ని కీటకాలు వాటి ఎదురుగా కొన్ని నీడలు ఉన్నాయి. ఒక్కో కీటకం అసలైన నీడ ఎక్కడుందో గుర్తించి జతచేయండి.





కనిపెట్టండి

చెట్టు మానును పట్టుకుని ఒక వ్యక్తి నిలుచున్న ఈ చిత్రంలో ఒక బాలుడు కూడా దాగున్నాడు తనెక్కడున్నాడో కనుక్కొని సున్నా చుట్టేయండి.

లెక్కించండి

పిల్లలూ ఇక్కడ కొన్ని చేపలని వుంచాం. ఒక్కో వరుసలో ఎన్ని చేపలు వున్నాయో లెక్కించి ఆ సంఖ్యని ఎదురుగా ఉన్న అంకెల్లో గుర్తించి సున్నాచుట్టేయండి.

	1 2 3 4 5 6
	1 2 3 4 5 6
	1 2 3 4 5 6
	1 2 3 4 5 6
	1 2 3 4 5 6

పదాలు పూరించండి

ఇక్కడ తొమ్మిది బొమ్మలనిచ్చాం. అయితే వాటి ఇంగ్లిష్ పేర్లలో కొన్ని అక్షరాలు మిస్సయ్యాయి వాటిని కలిపేస్తే పదం పూర్తవుతుంది. బొమ్మల ఆధారంగా మిస్సయిన అక్షరాలని గుర్తించి ఖాళీల్లో నింపేయండే!

H _ _ _

_ _ _ L

H _ _ _ _

_ _ Y

L _ _ P

_ _ M

S _ _ _ _

L _ _ _

_ _ _ E E

జ: hand, girl, house, toy, lamp, mom, spoon, lion, three

మినీ మైక్



పిల్లలూ కార్టూన్ ఛానల్లో వచ్చే బొమ్మలంటే మీకు ఎంతో ఇష్టం కదా. అయితే మీకు మినీ మైక్ గుర్తుండే ఉంటాడు. మనకి తేలిగ్గా దొరికే వస్తువులతో మినీ మైక్ బొమ్మని ఎలా తయారు చేయాలో మేం నేర్పిస్తాం. జాగ్రత్తగా ప్రయత్నించండే!

కావాల్సిన వస్తువులు

పామ్ పామ్‌లు (ఆకుపచ్చ రంగు) పెద్దవి -2, చిన్న పామ్ పామ్‌లు (ఆకుపచ్చవి)-2, గూగుల్ ఐ(పెద్దది)-1, పైప్ క్లీనర్/స్ట్రా-2, స్పాంజ్ (ఎరుపు రంగు)-1, కత్తెర, గమ్.

తయారుచేసే విధానం

ముందుగా పైప్ క్లీనర్/స్ట్రా తీసుకుని మధ్యకి కట్ చేయాలి. ఇప్పుడు కట్‌చేసి పెట్టుకున్న పైప్ (స్ట్రా క్లీనర్/స్ట్రాల్లో ఒక భాగాన్ని ఆంగ్ల అక్షరం యు ఆకారంలో వంచి పక్కన పెట్టుకోవాలి. మరో పైప్ క్లీనర్/స్ట్రాను బొమ్మలో చూపిన విధంగా కాలి భాగం కోసం కట్‌చేసి యూ ఆకారంలో కట్‌చేసి పెట్టుకున్న స్ట్రాతో కలిపి అతికించుకోవాలి. వీటిపై పెద్ద పామ్ పామ్‌ను అతికించాలి. దానిపై ముఖ భాగంలో గమ్‌తో గూగుల్ ఐని కూడా అతికించి కొంతసేపు ఆరనివ్వాలి. ఇప్పుడు ఒక్కో కాలి చివరి భాగంలో ఒక చిన్న పామ్ పామ్‌ని అతికించాలి. ఎరుపు రంగు స్పాంజ్ తీసుకుని ఒక చివర అర్ధ చంద్రాకారంలో కట్‌చేసి గూగుల్ ఐ కింది భాగంలో అతికించాలి ఇప్పుడు. క్లీనర్/స్ట్రాను ఆరు చిన్న ముక్కలుగా కట్ చేసి చేతి వేళ్ల భాగంలో అంటికిస్తే మినీ మైక్ రెడీ! ఇలా మీకు నచ్చిన రంగు, సైజుల్లో మైక్‌లని తయారుచేసి మీ ఫ్రెండ్స్‌కి సర్‌ప్రైజ్ గిఫ్ట్‌గా ఇవ్వండి.







పదవికాసం - 40

కూర్పు: రావెళ్ళ

1		2		✿	3	4		5
	✿		✿	6	✿		✿	
7		✿	8			✿	9	
	✿	10	✿		✿	11	✿	
✿	12			✿	13			✿
14	✿		✿	15	✿		✿	16
17		✿	18			✿	19	
	✿	20	✿		✿	21	✿	
22				✿	23			

ఆధారాలు

అడ్డం

1. మీ చేతిలోని పేపరు (4)
3. నదులకు ఆనకట్టలు కట్టి నీటిని నిల్వ చేసే ప్రాంతం (4)
7. బాధించడం (2)
8. బాగా పాడిన వారిని ఇలా పాడారని అంటాం (3)
9. తిరగబడ్డ కోతుల మంద (2)
12. న్యాయవాది (3)
13. వలే కాదు దీనితోనూ చేపలు పట్టవచ్చు (2)
17. తప్పు చేసినవాడు (2)
18. ఆకాశంలో ఎగిరేవి (3)
19. పసి బిడ్డ (3)
22. శివుడు (4)
23. మంత్రులు (4)

నిలువు

1. పారు (4)
2. ఒక గృహం (2)
4. జుబ్బా (2)
5. ప్రముఖ నవలా రచయిత ఇంటి పేరు (4)
6. తెలుగు లెంక ఇంటిపేరు (3)
10. మాసిపోదు (3)
11. నూనె (3)
14. వ్యాకులత (4)
15. సన్యాసి (3)
16. ఆలు మగలు (4)
20. పారా వారంలో వారం వెళ్లిపోయింది (2)
21. కసువు (2)

సుడోకు

1	6		3					
		8	5		9	3	4	
		4	2	7			5	8
			9		5		3	
								5
		3		1		4		
			6			9		4
	9			8	3			6
	5	2				7		

గతవారం జవాబులు

7	3	8	2	9	4	5	6	1
9	2	1	5	3	6	8	7	4
4	5	6	7	8	1	9	2	3
1	4	7	3	5	9	2	8	6
2	8	3	6	1	7	4	5	9
5	6	9	8	4	2	3	1	7
6	7	4	9	2	5	1	3	8
8	9	2	1	7	3	6	4	5
3	1	5	4	6	8	7	9	2

1 వి	దు	2 పు	✿	3 జ	య	4 ల	లి	5 త
ను	✿	ష్మ	✿	ము	✿	చ్చి	✿	లా
6 ర	క్కు	✿	7 పా	న	8 కం	✿	9 పు	రి
వే	✿	10 యా	త్ర	✿	11 చి	12 తి	✿	✿
13 మ	రి	చి	✿	14 పో	✿	15 మి	ద	16 త
✿	✿	17 తం	18 సు	✿	19 శ	రం	✿	ధా
20 క	వి	✿	21 ప్ర	22 స	వం	✿	23 పొ	గ
ల	✿	24 వీ	✿	ర	✿	25 ప	✿	తు
26 ము	సు	రు	ప	ట్టు	✿	27 గ	రు	డు

గాజు పూదోటలు

ఓ గాజు గోళంలో చిట్టి పూదోట. పచ్చని మైదానం. లేదా ఎగుడు దిగుడు కొండలు. వాటిలో... రంగుల పూలు. ఓ చిన్ని ఇళ్లు. బుల్లి పిట్టలు, బుజ్జి మేకలు.. ఇవంతా టెర్రారియమ్ కళావస్తువులు. విశాలమైన ఓ ప్రకృతి దృశ్యాన్ని చేతుల్లోకి తీసుకుని మనింట్లో దాన్నో నిత్య సన్నివేశాన్ని చేసుకునే అవకాశాన్ని టెర్రారియమ్ కల్పిస్తుంది. ఆ బుజ్జి ప్రపంచం కల్పనలా అనిపిస్తుంది. గాజు కుండీల్లోపల, గాజు పెట్టెల్లో, గాజు గోళాల్లో సజీవ ప్రకృతి దృశ్యాల్ని అలంకరించే కళ ఇప్పటిది కాదు. విస్తుగొలిపే ఈ కళ ఎలా మొదలైందనే విషయమూ ఆశ్చర్యమే. 1842లో వృక్షశాస్త్రవేత్త నాథనీయెల్ బాగ్షా వార్డ్‌కు.. మొక్కలకు మేలు చేసే కీటకాలను, వాటి ప్రవర్తనను అధ్యయనం చేయడమంటే ఇష్టం. అలా ఓ సారి తన ప్రయోగశాలలోని ఓ గాజు పెట్టెలో మట్టి పడి ఉండటాన్ని గమనించలేదు. దానిలో ఓ విత్తు పడి మొలకెత్తింది. ఆ విషయం అది పెరిగి పెట్టెనంతా అల్లేశాక తెలిసింది. అది చూడ్డానికి అద్భుతంగా తోచడంతో అప్పట్లో ఇలా గాజు పెట్టెల్లో చిన్ని మొక్కల్ని ఇంట్లోనే పెంచుకోవడం ఓ అభిరుచిగా, కళగా మారిపోయింది. తర్వాత ఇన్నాళ్లకు ఇంటీరియర్ డిజైనింగ్ ఎఫెక్ట్‌గా మళ్లీ గృహశోభను పెంచుతోంది. వీటి కోసం ప్రత్యేకమైన మొక్కజాతులు, అలంకరణ వస్తువులుంటాయి. ఎక్కడికైనా మోసుకుపోగల వీటితో ప్రేమ సందేశాల్ని, హృదయ పూర్వక శుభాకాంక్షల్ని చెప్పేస్తున్నారు. కావాలంటే పై టెర్రారియమ్‌లోని ఉంగరాలు చూడండి.







స్పైసీ సంత

మొరాకోలోని మర్రాకెచ్ మెల్లాహ్ ప్రాంత గాలే ఘుమఘుమలాడిపోతుంది. జెమా ఎల్ ఫ్నా వర్తక కేంద్రంలో అడుగేస్తే అక్కడి మట్టి అంతో ఇంతో మసాలా వాసన్ని అంటించుకుంటుంది. ప్రపంచంలోనే అతి పెద్ద స్పైసెస్ సంత ఇది. రాహ్‌బా ఖ్దీమా పర్యాటక కేంద్రానికి దగ్గరగా యూదుల ప్రాంగణానికి ఓ మూలగా ఉండే ఈ స్పైస్ సూక్ ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులను ముఖ్యంగా చెఫ్‌లను, భోజన ప్రియులను లాక్కొచ్చేస్తుంది. మనకు ఎన్ని రకాల మసాలా దినుసులు తెలుసు? ఎక్కువ మసాలా దినుసులతో చేసే మసాలా పేరేంటి? మనం ఆలోచించుకునే లోగా మొరాకన్ల రస్ ఎల్ హనోత్ గురించి తెలుసుకోండి. మన గరం మసాలాలా అది అక్కడ హాట్ ఫేవరెట్. మొత్తం 30 రకాల మసాలా దినుసులు దట్టించి మరీ ఈ పొడిని తయారుచేస్తారు. తక్కువలో తక్కువ 12 రకాలుండాల్సిందే. ఒక్కొక్క వంట గదిది ఒక్కో శైలి.. ఒక్కో రుచి. ఇదే ప్రత్యేక ఆకర్షణ. మొరాకో కుంకుమపువ్వుతో పాటు, రకరకాల రంగు రంగుల లవణాలు, పొడులు.. చేత్తో కాస్త నులిమితే చాలు గుప్పుమనే గంధంతో కూడిన ఎండు పువ్వులు... అన్నీ దొరికే చోటిది. ఈ సంత చుట్టూతా కూడా పెద్ద మార్కెట్ ఉంటుంది. అక్కడ మట్టి పాత్రలు, తగరపు అలంకరణలు, మొజ్రీస్ అనే మేజోళ్లు, అద్దాల లాంతర్లు, సప్తవర్ణాల్ని నింపుకున్న వస్త్రాలు దొరుకుతాయి. తాచు పాముల్ని ఆడించేవారు అడుగడుగునా ఎదురవుతారు. మధ్య యుగాల నాటి ఉత్తర ఆఫ్రికాలో తిరుగుతున్నారనే భ్రమ కలుగుతుంది కొన్ని చోట్ల. అక్కడ కూడా మసాలా ఘాటు మిమ్మల్ని వదలదు.

Check List

Book Number	KNSR02B146	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mounika	Cutting By	Mouni
Scanned By	Sameera	Pages	29